ప్రజాశక్తి

శనివారం 21 జూన్ 2025

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





షోయబ్‌కు అభినందన

కందుకూరు: పట్టణం లో ఇటీవల ఆరో వార్డు మక్కా మసీదు ప్రాంతానికి చెందిన షేక్ షోయబ్ అనే విద్యార్థి సిద్ధార్థ నగలు ఎవరివో తెలుసుకొని వాళ్లకి అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ మాజీ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు ఎస్.కె ఖాదర్ భాష ఆధ్వర్యంలో వారి ఇంటికి వెళ్ళి ఆ పిల్లవాడిని ఘనంగా సన్మానించి 5000రూపాయల నగదును బహుమతిగా అందించారు. కార్యక్రమంలో జయావర్ధన్, ఖాదర్ వలీ, షాది ఖానా, నాయబ్ రసూల్, పాల్గొన్నారు.స్కూల్ లో 8వ తరగతి చదువుతున్నాడు .ఆ విద్యార్థి మార్కెట్ వైపు వెళ్తుండగా సుమారు 7 లక్షల విలువగల బంగారపు వస్తువులు దొరికిని. అవి తీసుకొని ఆ విద్యార్థి వారి కుటుంబ సభ్యుల వద్దకు వెళ్లడం జరిగింది. తరువాత ఎంతో నిజాయతీగా ఆ కుటుంబ సభ్యులు ఆ పిల్లవాడు కలిసి పట్టణ పోలీస్ స్టేషన్ కి వెళ్లి జరిగిన విషయాన్ని సిఐకి చెప్పి ఆ నగలనుకి అప్పగించడం జరిగింది. సిఐ ఆ పిల్లవాడి నిజాయతీకి మెచ్చుకొని అభినందించారు.



షోయబ్‌ను అభినందిస్తున్న దృశ్యం

రైతన్న "సుఖీభవ"కు ఎదురుచూపు..!

రైతన్నకు వ్యవసాయానికి పెట్టుబడి సాయం చేయడానికి ఏర్పాటు చేసిన అన్నదాత సుఖీభవ పథకం ఇవ్వడానికి ప్రభుత్వం సంసిద్ధం చేసింది. నేడు, రేపు అంటూ కాలం గడుపుతోంది. గత నెల 20 వతేదీ నాటికే ఈ పథకం జాబితా ఫైనల్ చేయాల్సి ఉంది. ప్రభుత్వం ఈనెల 20 వతేదీ వరకు పొడిగించినట్లు తెలిసింది. గత నెల 20వతేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 3,92,986 మంది డేటా ఎంట్రీ చేసుకున్నట్లు సమాచారం. ఈనెల 20 వతేదీ నాటికి జిల్లా వ్యాప్తంగా 1,77,535 కుటుంబాలకు అన్నదాత సుఖీభవ పథకం కింద ఈకెవైసి చేయించుకోవాల్సి ఉంది. ఇందులో ఇప్పటి వరకు 1,72,639 కుటుంబాలు ఈకెవైసి చేసుకున్నాయి. మరో 2251 కుటుంబాలకు పెండింగ్‌లో పడ్డాయి. గ్రామ, మండల, జిల్లా అధికారులు తుదిజాబితా సిద్ధం చేశారు. గత ప్రభుత్వం రైతు భరోసా కింద ఇచ్చిన రైతులకన్నా ఐదు వేల కుటుంబాలు అధనంగా చేరినట్లు వ్యవసాయ అధికారులు చెప్పారు.. పిఎం కిసాన్ కింద రూ.6 వేలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు మొత్తం రూ.20 వేల ఒక ఏడాదికి ప్రభుత్వం అందించనుంది. దీనిని మూడు దఫాలు రైతుల ఖాతాల్లో వేయనున్నారు. రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ నగదు ఎప్పుడు జమ అవుతుందోనని రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

- 3.92 లక్షల డేటా ఎంట్రీ
- 1,72,639 కుటుంబాలకు అర్హత
- 2251 కుటుంబాలకు పెండింగ్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రైతులకు పెట్టుబడి సాయం అందించడానికి ప్రభుత్వం ఇదిగో...అదిగో అంటు కాలం వెళ్లబుచ్చుతోంది. గత ప్రభుత్వంలో హయాంలో వైఎస్ఆర్ రైతు భరోసా పేరుతో ప్రతేడాది రూ.13,500 సాయం అందించారు. 2024 ఎన్నికల సమయంలో చంద్రబాబునాయుడు రైతులకు రూ.20 వేల పెట్టుబడి సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం విజయం సాధించినప్పటి నుంచి రైతులకు భరోసా ఇవ్వలేదని ప్రభుత్వ విధానాలను విమర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం అమలుచేయడానికి ముందుకొచ్చింది. ఇచ్చిన హామీల్లో ఒక్కో పథకం అమలుచేస్తున్న ప్రభుత్వం అన్నదాత సుఖీభవ కూడా వెంటనే అమలుచేయాలని భావిస్తుంది. అందులో భాగంగా రైతుల తుదిజాబితాకు మెరుగులు దిద్దుతున్నారు. గత నెల 20 వతేదీ దరఖాస్తు చేసుకోడానికి చివరి రోజుగా ప్రకటించారు. తాజాగా ఈనెల 20 వతేదీ నాటికి జాబితా సిద్ధం చేయాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ఇప్పటికే పిఎం కిసాన్ కార్డు కింద కేంద్ర ప్రభుత్వం రూ.6 వేలు సాయం అందిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.14 వేల కలిపి మొత్తం రూ.20వేలు ఏడాది కాలంలో మూడు సార్లు ఇవ్వనున్నారు. ఇందుకోసం జిల్లా వ్యాప్తంగా రైతు భరోసా కేంద్రాల్లో నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఇకెవైసి చేయించుకోవాల్సి చేయించుకున్నారు. సుఖీభవ 2025 సంబంధించి రైతు ఆధార్ కేంద్రాల్లో ఆధార్‌కార్డులు, బ్యాంక్ అకౌంట్, సెల్ నెంబర్, భూమి రికార్డులు, పట్టాలు, పాస్‌పుస్తకాలు, విద్యుత్ బిల్లులు సమర్పించాల్సి ఉంటుంది. జిల్లాలోని సన్న చిన్న కారు రైతులు ఈ సాయం అందిస్తారు. రైతులతోపాటు, కౌలు రైతులకు ఆ పథకం వర్తిస్తోంది. ఇందుకు సంబంధించి సిసిఆర్‌సి కార్డులను ఇవ్వాల్సి ఉంటుంది. ఐదు ఎకరాలు లోపు భూమి ఉండి, 18 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలి. ప్రభుత్వ ఉద్యోగులు, ఇన్‌కమ్ ట్యాక్స్ చెల్లించేవారు అనర్హులు. కుటుంబానికి ఒక యూనిట్‌గా తీసుకుంటే ఒక్కరికి మాత్రమే ఈ పథకం వర్తిస్తోంది. కేవలం నగదు సాయం కాకుండా రైతులకు విత్తనాలు,ఎరువులు సబ్సిడీ కింద సరఫరా చేస్తారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులున్నా ఇచ్చిన హామీ ప్రకారం నగదు జమచేయడానికి ఏర్పాట్లు పూర్తి చేసింది. ఇప్పటికే గ్రామ, మండల, జిల్లా స్థాయిలో తనఖీలు పూర్తి చేశారు.



1.72 లక్షల కుటుంబాలకు అర్హత..!

రైతులకు ఇచ్చే అన్నదాత సుఖీభవ పథకం అమలుకు వ్యవసాయ అధికారులు సర్వం సిద్ధం చేస్తున్నారు. . ఇప్పటి వరకు రైతు కేంద్రాల్లో ఇందుకు సంబంధించి ప్రక్రియ పూర్తి చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వ్యవసాయ అధికారులు రైతుల డేటాను సరిచేశారు. పిఎం కిసాన్‌కార్డుతోపాటు పాటు అన్నదాత సుఖీభవ పథకం వర్తిస్తుంది. జిల్లా వ్యాప్తంగా ఈనెల 20వ తేదీ నాటికి ఈకెవైసి చేయించుకోవాల్సి ఉంది. ప్రస్తుతం ఉన్న సమాచారం ప్రకారం జిల్లా వ్యాప్తంగా గ్రామ వ్యవసాయ అధికారుల వద్ద 3,92,986 మంది దరఖాస్తు చేసుకున్నారు. అందులో 1,77,535 సక్రమంగా ఉన్నాయి. ఇందులో 2251 దరఖాస్తుదారులు ఈకెవైసి చేయించుకోవాల్సి ఉంది. ఒక కుటుంబంలో ఒక్కరి మాత్రమే వర్తించే ఈ పథకం 1,72,639 మంది మాత్రమే అర్హత సాధించారు. ప్రభుత్వం ఇదిగో అదిగో అంటుంది. వ్యవసాయ అధికారులు పూర్తి జాబితాను సిద్ధం చేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన రైతు భరోసా పథకం కన్నా ప్రస్తుతం అమలు కానున్న అన్నదాత సుఖీభవ పథకంలో ఐదు వేల కుటుంబాలకు అదనంగా ఇస్తున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి పి.సత్యవాణి తెలిపారు. నగదు ఎప్పుడు వస్తుందా అని రైతులు ఎదురుచూస్తున్నారు.

గ్రామీణ శ్రామికుల సర్వే

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మండలంలోని కృష్ణారెడ్డిపాలెంలో శుక్రవారం గ్రామీణ శ్రామికుల సర్వే కార్యక్రమం జరిగింది. సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజ ఆధ్వర్యంలో ఈ సర్వే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు దుగ్గిరాల అన్నపూర్ణమ్మ, జి. నాగేశ్వరరావులు హాజరయ్యారు. ముఖ్యంగా పల్లె ప్రాంతంలో వ్యవసాయ పనులు వదిలి నగరంలో అనేక చేతివృత్తులైతే నేమి, షాపింగ్ మాల్స్లో, ఆటో డ్రైవర్లుగా, గ్యాస్ బాయ్స్ గా, ముఠావర్కర్లుగా అనేక వృత్తుల్లో అనేక కుటుంబాలు ఇబ్బంది పడుతూ ఉన్నారని చేపట్టిన గ్రామీణ సర్వేలో నిర్ధారణ అయిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని సిఐటియు గౌరవ అధ్యక్షులు ఈపూరు లక్ష్మయ్య, గూడ్స్ షెడ్డు ముఠా వర్కర్స్ అన్నం పరశురామయ్య, వేగూరు వెంకటేష్, నాశిన గోపి, ఆకుల సునీల్, సంగారపు వెంకటేశ్వర్లు, మోచర్ల రాధయ్య, గండిపాటి రమణమ్మ, అజ్మ, ఏసుదాసు, ఉష, ప్రభావతమ్మ, పాల్గొన్నారు.

కందుకూరు ఎంవిఐగా అనిల్ కుమార్

ప్రజాశక్తి-కందుకూరు: కందుకూరు ప్రాంతీయ రవాణాశాఖాధికారి కార్యాలయంకి మోటారు వాహనాల తనిఖీ అధికారిగా జంగాల అనిల్ కుమార్‌ను నియమించారు. ఈ మధ్య కాలంలో జరిగిన సాధారణ బదిలీలలో భాగంగా గుంటూరు జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంటు మోటారు వాహనాల తనిఖీ అధికారి గా పనిచేయుచున్న జంగాల అనిల్ కుమార్‌ని కందుకూరు ఎం వి ఐ నియమించారు.అయన శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. కందుకూరు నందు ఎం వి ఐ పనిచేస్తున్న చెన్నూరి రాంబాబుని ఇంతకముందు పనిచేస్తున్న నెల్లూరు జిల్లా ఎన్‌ఫోర్స్ మెంటు ఎంవిఐ గా వెళ్లారని కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖాధికారి టి.వి. నాగలక్ష్మీ తెలియజేశారు.



అనధికారిక లేఅవుట్లకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి-నెల్లూరు కార్పొరేషన్:ప్రభుత్వ అనుమతులు లేకుండా వేసిన అనధికారిక లేఅవుట్లకు దూరంగా ఉండాలని నగర కమిషనర్ నందన్ ప్రజలకు సూచించారు. నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అనధికారిక లేఅవుట్లను గుర్తించి సంబంధిత యజమానులకు నోటీసులు జారీ చేశారు. అనుమతులు లేని లేఅవుట్లలోని నిర్మాణాలను మున్సిపల్ కార్పొరేషన్ చట్టం 1955 ప్రకారం తొలగించారు.

ప్రజలకు మెరుగైన సేవలందించాలి

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రజలకు మెరుగైన సేవలందించి రెవెన్యూ వ్యవస్థ ప్రతిష్టను ఇనుమడిం పజేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ రెవెన్యూ ఉద్యోగులకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెవెన్యూ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ దశాబ్దాలుగా ప్రజలతో నేరుగా సత్సంబంధాలు కలిగిన ఏకైక శాఖ రెవెన్యూశాఖ అని, ఉద్యోగులందరూ బాధ్యతగా పనిచేసి రెవెన్యూశాఖకు మంచి పేరు తీసుకురావాలన్నారు. రెవెన్యూశాఖలో వస్తున్న ఆధునిక టెక్నాలజీని వినియోగించుకుని ప్రజలకు రెవెన్యూ సేవలను మరింత వేగంగా అందించాలని సూచించారు. రెవెన్యూ అసోసియేషన్‌కు ఒక గెస్ట్‌హౌస్‌ను ఏర్పాటుచేసేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. వచ్చేనెలలో 11, 12, 13 తేదీల్లో రెవెన్యూ స్పోర్ట్స్ నిర్వహించేందుకు కషిచేస్తామన్నారు. జాయింట్ కలెక్టర్ కె కార్తీక్ మాట్లాడుతూ మనిషి పుట్టినప్పటి నుంచి మరణించే వరకు కూడా మానవ జీవితంలో సేవలందించే శాఖ రెవెన్యూశాఖ అని, ఈ శాఖలో పనిచేయడం గర్వంగా వుందన్నారు. పలు రకాల సర్టిఫికెట్లను జారీ చేయడంలో రెవెన్యూశాఖ కీలకపాత్ర పోషిస్తుందని, అన్ని ఉత్తర్వులు ఈ–ఆఫీసు ద్వారా నిర్వహిస్తున్నామని, ఈ వ్యవస్థను మండలస్థాయి వరకు తీసుకెళ్లేలా కషి చేయాలన్నారు. రెవెన్యూశాఖలో విశిష్ట సేవలందిఒచిన పలువురు ఉద్యోగులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఉదయభాస్కర్‌రావు, కలెక్టరేట్ ఏవో విజయకుమార్, జిల్లా రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అల్లంపాటి పెంచలరెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ మురళి, సెక్రటరీ డానియేల్ పీటర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్

ప్రభుత్వ పథకాలు ఆర్‌టిసి రిటైర్డ్ ఉద్యోగులకు అందాలి

ప్రజాశక్తి-నెల్లూరు: ఆర్టీసీలో 30,35 సంవత్సరములు పనిచేసే రిటైర్డ్ అయిన వారికి ఇపిఎస్ 95 స్కీము ద్వారా పెన్షన్ రూ.1000 నుండి రూ.3,500 వరకు వస్తున్నందున ప్రభుత్వ సంక్షేమ పథకాలను రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగులందరికీ నిబంధనలు లేకుండా అమలు చేయాలని శుక్రవారం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నాలో పాల్గొన్న ఆర్‌టిసి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి విపి నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ లెక్కల ప్రకారం నేలకు పదివేలు లోపు ఆదాయం వచ్చే వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప చేయాల్సి ఉందన్నారు. ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి వృద్ధాప్య పింఛను అర్జీ పెట్టుకుంటే ఆధార్ నెంబర్ ఫీడ్ చేస్తే ప్రభుత్వ ఉద్యోగి అని సిస్టంలో చూపుతుందని రిజెక్ట్ చేస్తున్నందున ఎలాంటి నిబంధనలు లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. జిల్లా కార్యదర్శి ఎం ఆర్ రెడ్డి మాట్లాడుతూ2020 సంవత్సరం నుండి రిటైర్డ్ అయిన వారికి లీవ్ ఎన్కాష్మెంట్ గాని, రావలసిన బకాయిలు ఇవ్వలేదని వెంటనే ఇవ్వాలన్నారు. ఈ ధర్నాకు జిల్లా అధ్యక్షులు జి చంద్రమౌళి అధ్యక్షత వహించారు. జి శంకరయ్య, కేవీ శివాజీ, నంద్యాల రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట నినాదాలు చేస్తున్న నాయకులు

తూతూమంత్రంగా సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-వలేటివారిపాలెం: ప్రతి మూడు నెలలకోసారి ఎంతో ప్రతిష్టాత్మకంగా జరగాల్సిన మండల సర్వసభ్య సమావేశం తూతూ మంత్రంగా జరుగుతుంది. సభలో సమస్యలపై ప్రశ్నించే ప్రజాప్రతినిదులు లేరు. సమావేశంలో ఒకరిద్దరు ప్రజాప్రతినిదులు సమస్యలపై ప్రశ్నించినప్పటికి చూస్తాం చేస్తాం అం టూ అధికారులు ఆ సమయంలో కాలం వెళ్లదిస్తున్నారు. వలేటివారిపాలెం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పొనుగోటి మౌనిక అధ్యక్షతన శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రైతులకు పంటలు బీమాపై అవగాహన కల్పించాలని, రైతులకు లక్షలోపు వడ్డీలేని పంట రుణాలపై రైతులకు అవగాహన కల్పించాలని, మూడు లక్షలలోపు రైతులకు పావలా వడ్డీకే రుణాలు అందించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ప్రజాప్రతినిదులు గత మూడేళ్ల నుండి అడుగుతూనే ఉన్నారు. అదే విధంగా గ్రామాల్లో సీజనల్ వ్యాదులు ప్రబలకుండా ముందస్తుగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అంటువ్యాధులపై అవగాహన కల్పించాలని వైద్యులను ప్రతి సమావేశంలో సభ్యులు కోరుతున్నారు. గ్రామాల్లో డ్యామేజీ స్తంభాలను మార్చాలని, కిందకు వేలాడున్న విద్యుత్ తీగలను సరిచేయాలని విద్యుత్ అధికారులను కోరుతున్నారు. ఈ సమావేశానికి జెడ్‌పిటిసి ఇంటూరి భారతి, ఎంపీడీఓ నరేంద్రదేవ్, ఏఓ శేషారెడ్డి, వైద్యాదికారి శివశిద్దప్ప, ఎంఇఒ మల్లికార్జునరావు, విద్యుత్ ఎఇ మదుబాబు, ఆర్ డబ్లుఎస్ ఏఈ నాయబ్ రసూల్, ఐసీడీఎస్ సూపర్వైజర్ రుబీనా, వెటర్నరీ ఏడీ చెన్నకేశవులు, పిఆర్ ఏఈ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశం జరుగుతున్న దృశ్యం

విశ్రాంత ఉద్యోగులకు సన్మానం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :రెవెన్యూ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని రెవెన్యూ విశ్రాంత ఉద్యోగు లకు సన్మానం కార్యక్రమాలు జరిగాయి. తహశీల్దార్ బూదూరు పద్మావ తి ఆధ్వర్యంలో శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో ఈ సన్మాన కార్యక్రమాలు అత్యంత ఘనంగా జరిగాయి. తహశీల్దార్ బూదూరు పద్మావతి రెవెన్యూ దినోత్సవ ప్రాధాన్యతను వివ రించారు. అనంతరం విశ్రాంత రెవెన్యూ అధికారి తోటపల్లి హరినాథ్ బాబును శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శివయ్య, న్యూ సిబ్బంది పాల్గొన్నారు.

'కాకాణి'తో ఆదాల ములాఖత్

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి :నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గం ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి శుక్రవారం నెల్లూరు జైల్లో రిమాండ్ లో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డితో ములాఖత్ అయ్యారు. ఇరువురు నేతలు కొద్ది సేపు మాట్లాడుకున్నారు. ఇటీవల వైసిపికి దూరంగా ఉంటున్నారని, పార్టీ కార్యక్రమాలకు హాజరుకావడం లేదనే విమర్శలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఆదాల , కాకాణి ని కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది.

చిత్తశుద్ధితో పనిచేయాలి

ప్రజాశక్తి-గుడ్లూరు: ప్రజల సమస్యలు చిత్తశుద్ధితో పరిష్కారం చేయడానికి రెవెన్యూ ఉద్యోగులు కట్టుబడి ఉండాలని తహశీల్దార్ విజయ్ కుమార్ అన్నారు రెవెన్యూ దినోత్సవం సందర్భంగా స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీడీఓ వై వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల నుంచి నిరంతరం వచ్చి ప్రజా సమస్యలు పరిశీలించి తగిన న్యాయం చేసినప్పుడే రెవెన్యూ ఉద్యోగులకు విలువ పెరుగుతుందని గుర్తింపు వస్తుందని అన్నారు బ్రిటిష్ కాలనీలోనే రెవెన్యూ శాఖ అభివృద్ధి చెందని ముఖ్యంగా రైతులు సమస్యలు పరిష్కారం చేయడంలో రెవెన్యూ అధికారులు కృషి చాలా విలువైందన్నారు.కార్యక్రమంలో ఏవో రవికుమార్, ఎంఇఒ గోవర్ధన్, ఏపీఓ వెంకటేశ్వర్లు, ఐసీడీఎస్ సూపర్వైజర్లు నాగలక్ష్మి, కామేశ్వరి, వీఆర్వోలు పాల్గొన్నారు.

డాక్టర్ కంచర్ల రామయ్యకు సిపిఎం నివాళి

ప్రజాశక్తి-కందుకూరు: అనారోగ్యంతో మృతి చెందిన డాక్టర్ కంచర్ల రామయ్యకు సిపిఎం సీనియర్ నాయకులు దాసరి రామ్మూర్తి పూలమాలవేసి నివాళులర్పించారు.సిపిఎం సీనియర్ నాయకులు ముప్పరాజు కోటయ్య డాక్టర్ ముప్వా కొండయ్య సంతాప సందేశాన్ని తెలియజేశారు.రామయ్య భౌతికకాయాన్ని సందర్శించిన కార్యక్రమంలో గుడ్లూరు మండల సిపిఎం కన్వీనర్ జి వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్ఎ గౌస్ ,ఉలవపాడు సిపిఎం మండల కమిటీ కార్యదర్శి జీవీబీ కుమార్ ,కందుకూరు సిపిఎం పట్టణ నాయకులు ఎస్.కె మున్వర్ సుల్తానా, తదితర నాయకులు పాల్గొన్నారు.

పెండింగ్ వర్క్ ఆర్డర్లు క్లియర్ చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు:విద్యుత్ భవన్ లోని స్కాడా కార్యాలయంలో వర్క్ ఆర్డర్లపై జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ వి. విజయన్ జిల్లాలోని అన్ని డివిజన్ ల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లతో సంబంధిత జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్లతో వర్క్ ఆర్డర్ లపై రివ్యూ సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా ఎస్.ఈ. మాట్లాడుతూ 2022–23 సంవత్సరం కు సంబంధించి పెండింగ్ వర్క్ ఆర్డర్లను ఈ నెలాఖరు లోపల క్లియర్ చేయకపోతే సంబంధిత అధికారుల జీతాల నుండి రికవరీ ఉంటుందని స్పష్టం చేశారు. జిల్లాలోని ఐదు డివిజన్లలో యుద్ధ ప్రాతిపదికన 2022–23 ఆర్థిక సంవత్సరం సంబంధించిన వర్క్ ఆర్డర్ లను ఈ నెలాఖరి లోపల పూర్తి చేయాలని లేనిచో రేపు నెల నుండి వారి జీతాలలో రికవరీ ఉంటుందని తెలిపారు. సమావేశంలో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ శ్రీ పి మురళి ,నోడల్ ఆఫీసర్ శ్రీ బాల చంద్ర ,అకౌంట్ ఆఫీసర్ విజిత ఏ ఏ ఓ లు జెఏవోలు సంబంధించిన సిబ్బంది పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలి

ప్రజాశక్తి-గుడ్లూరు : గుడ్లూరు లోని ఎంఎస్ఆర్ గిరిజన కాలనీలో గత 20 సంవత్సరాలుగా నివాసముంటున్న యానాదులకి ఇంటి పట్టాలు మంజూరు చేయాలని సిపిఎం మండల కన్వీనర్ జి వెంకటేశ్వర్లు తహశీల్దార్ విజయ్ కుమార్ కువినత పత్రం శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నిరుపేదలైన యానాదులు కూలి పని చేసి జీవనం సాగిస్తున్నారన్నారు. వారికి ఇంటి పట్టాలు లేనందున ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదని తెలియజేశారు ఎమ్మెస్సార్ గిరిజన కాలనీలో సర్వే నంబరు 832 లో సుమారు 30 కుటుంబాలు కు చెందిన యానాదులు ఇంటి పట్టాల కోసం అధికారులకు ఎన్నోసార్లు వినతి పత్రాలు అందజేసి నా ఫలితం కనిపించలేదన్నారు. ప్రభుత్వ భూముల లో ఇళు కట్టుకొని నివాసం ఉంటున్న వారికి పట్టాలు మంజూరు చేయాలని జీవో నెంబర్ 30ని ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ఈ జీవో ప్రకారం పట్టాలు మంజూరు చేయాలని జి అధికారులు దృష్టికి తీసుకొచ్చారు ఈ సమస్యకు స్పందించిన తహశీల్దార్ యానాదుల సమస్య న్యాయమైనదిగా ఉన్నందున వెంటనే పరిశీలించి పొజిషన్ సర్టిఫికెట్లు సిద్ధం చేయాలని విఆర్‌ఒను ఆదేశించారు. కార్యక్రమంలో గుత్తి మల్లికార్జున, రామకృష్ణయ్య, పొట్లూరు డానియేలు, ఆజమ్మ, బాలమ్మ పాల్గొన్నారు.



వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

అనుమతులతోనే భవన నిర్మాణాలు

ప్రజాశక్తి-నెల్లూరు కార్పొరేషన్:నెల్లూరు నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అనుమతుల మేరకు మాత్రమే భవనాల నిర్మాణాలు జరిగేలా ప్రతి ఒక్క వార్డు సచివాలయ ప్లానింగ్ అండ్ రెగ్యులైజేషన్ కార్యదర్శి పర్యవేక్షించాలని కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు. టౌన్ ప్లానింగ్ సిబ్బందితో నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. నూతన భవన నిర్మాణాలను ప్లానింగ్ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన అన్ని భవనాలకు చార్జిషీట్లు దాఖలు చేసి కోర్టు సమన్లను యజమానులకు స్వయంగా అంద జేయాలని ఆదేశించారు. సమావేశంలో సిటీ ప్లానర్ హిమబిందు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ వేణు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

నారాయణ కళాశాలలో కోర్ కమిటీ

ప్రజాశక్తి-నెల్లూరు:జిల్లా లెప్రసీ ఎయిడ్స్ టీబీ ఆఫీసర్ డాక్టర్ ఎస్కె ఖాదర్ వలీ, నారాయణ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ విశ్వ కుమార్ , పలమనాలజీ హెచ్ ఓ డి డాక్టర్ ప్రసన్న పూర్ణ ఆధ్వర్యంలో నారాయణ మెడికల్ కాలేజీలో కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో నారాయణ కాలేజీ ప్రెజెంటివ్ ఎగ్జామినేషన్స్ , టీబీ నోటిఫికేషన్ , నారాయణ కాలేజీలో ఎన్‌టిఈపి కార్యక్రమం గురించి వివిధ రకాల అంశాల గురించి చర్చించారు. ప్రధానమంత్రి టిబి ముక్తభారత్ అభియాన్ కార్యక్రమం గురించి క్లుప్తంగా వివరించారు. ప్రతి ఒక్క డిపార్ట్మెంట్ సహకారం రాబోయే మూడు నెలల్లో టీబి ప్రోగ్రామ్ని 100 శాతం లక్ష్యాన్ని చేరుకోవాలని డిఎల్‌ఏటిఒ సమావేశంలో వివరించారు. కార్యక్రమంలో వివిధ విభాగాల హెచ్ ఓ డి టీబీ నివారణ సిబ్బంది పాల్గొన్నారు..

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-వలేటివారిపాలెం: వలేటివారిపాలెం పాత పంచాయ తీ కార్యాలయంలో ఒంగోలు ఆస్టర్ రమేష్ హస్పిటల్ వైద్యుల ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గుండె వైద్య నిపుణులు డాక్టర్ శివకృష్ణ, సాధారణ వ్యాధులు. నిపుణులు డాక్టర్ ఆంజనేయులురెడ్డి, కీళ్ల మార్పిడి వైద్య నిపుణులు డాక్టర్ పి. వెంకటరవీంద్రరెడ్డి, కిడ్నీ శస్త్ర వైద్య నిపుణులు డాక్టర్ రవితేజ, శ్వాసకోస వైద్య నిపుణులు డాక్టర్ జహింగీర్ సుల్తాన్ రోగులకు వైద్య సేవలు అందించి ఉచితంగా రక్తపరీక్షలు చేసి మందులు అందజేశారు. అవసరమైన రోగులకు బీపీ, షుగర్," ఈసీజీ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. కార్యక్రమంలో సి ఓ ఓ నల్లూరి నితిన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా శివరాం జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు: కందుకూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు , ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి కార్పొరేషన్ మాజీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం 75వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన అభిమానులు శుక్రవారం కందుకూరు పట్టణంలోని అన్న క్యాంటీన్‌లో 500 మందికి ఉచితంగా స్వీట్లు , భోజనం వడ్డించారు. కార్యక్రమంలో పట్టణం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు , నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే , ప్రముఖ కాంట్రాక్టర్ రావూరి రామకోటయ్య , చిలకపాటి మధుబాబు , బెజవాడ ప్రసాద్ , చుండూరి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లా స్థాయిలో యోగాంధ్ర

ప్రజాశక్తి-నెల్లూరు:ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో శనివారం జరగబోవు జిల్లాస్థాయి యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ కే కార్తీక్ కోరారు.శుక్రవారం ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో ఏర్పాట్లు ను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమానికి ఎవరికి కేటాయించిన విధులను వారు సక్రమంగా, బాధ్యతతో నిర్వహించాలన్నారు

బాలికల వసతి గృహానికి ఎస్‌బిఐ సాయం

ప్రజాశక్తి-కందుకూరు:పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహంలో వై తారకనాథ్ 21 వ వర్ధంతి సందర్భంగా ఎస్‌బిఐ ఎస్యు ఏసి గుంటూరు మాడ్యూల్ కందుకూరు రీజియన్ లోని క్లస్టర్ బ్రాంచెస్ సహకారంతో సామాజిక సేవ కార్యక్రమంలో భాగంగా బాలికల వసతి గృమానికి ఫ్యాన్లు, బాత్రూం తలుపులు లైట్లు మొదలైనవి బహూకరించారు. ఈ కార్యక్రమంలో రీజియన్ ఆర్ ఎం అప్పలరాజు, ఏ జి ఎస్ వి ఎస్ ఆర్ సుధాకర్, హెచ్ ఆర్ పి శ్రీనివాస నాయక్ ,ఆర్ఎస్ ఎం అశోక్, ఆర్ఎస్ చరణ్ తేజ మేత బ్రాంచీల నుండి వచ్చారు.

9న ఆశా వర్కర్ల దేశవ్యాప్త సమ్మె

ప్రజాశక్తి-నెల్లూరు

ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వడంతో పాటు , వారిని కార్మికులుగా గుర్తించాలని ఆంధ్రప్రదేశ్ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్గిరాల అన్నపూర్ణమ్మ డిమాండ్ చేశారు . ఈ మేరకు శుక్రవారం డి ఎమ్ హెచ్ ఓ డాక్టర్, సుజాతకు ఆశా వర్కర్ల సమ్మెపై డిమాండ్ నోటీసును అందజేశారు . ఈ సందర్భంగా అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యలు చాలాకాలంగా పరిష్కారానికి నోచుకోలేదన్నారు . ఆశాల సమస్యల పరిష్కారానికై జూలై 9న దేశవ్యాప్త సమ్మెలో భాగంగా నెల్లూరులో ఆందోళన నిర్వహిస్తామని చెప్పారు . కనీస వేతనం , కార్మికులుగా గుర్తింపు, లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కోరుతూ, అన్ని ట్రేడ్ యూనియన్లను కలుపుకొని సమ్మె నిర్వహిస్తామని చెప్పారు . అంతేకాకుండా ఆశా వర్కర్లకు అదనపు బాధ్యతలను అప్పగించడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని అన్నారు . ఆశాలు టీబీ సర్వే, లెప్రసీ సర్వే, సీజనల్ వ్యాధులపై సర్వే, మలేరియా సర్వే మరియు నూతన దంపతులకు గుర్తింపు, బాలింతలు గర్భిణీల గుర్తింపు మొదలగు ఇన్ని విధులు నిర్వహిస్తున్నా, మెడికల్ ఆఫీసర్స్ టీబీ సంబంధిత గల్ల పరీక్షలు కూడా చేయాలని చెప్పడం సరైన చర్య కాదన్నారు . ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె. విజయలక్ష్మి కోశాధికారి. మధుసూధన తదితరులు పాల్గొన్నారు .జూలై 9వ తేదీ మండలాల్లో సిఐటి ఆధ్వర్యంలో జరిగే ర్యాలీలో సరస్సుల్లో ఆశా వర్కర్స్ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాము ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కే విజయలక్ష్మి జిల్లా కోశాధికారి ఎస్ మధు మాధవి తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం సమర్పిస్తున్న ఆశావర్కర్లు

'కంచర్ల' కడచూపు కోసం క్యూకట్టిన జనం

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల అధినేత, సీనియర్ జర్నలిస్ట్ కంచర్ల రామయ్య భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించడానికి శుక్రవారం ప్రజా ప్రతినిధులు, ప్రజలు ,ఉద్యోగులు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు, కంచర్ల రామయ్య అభిమానులు పెద్ద ఎత్తున బారులు తీరారు. అనారోగ్య సమస్యలతో కంచర్ల రామయ్య హైదరాబాద్ కిమ్స్ హాస్పిటల్ లో గురువారం చనిపోయిన విషయం తెలిసిందే .రామయ్య పార్థివ దేహాన్ని శుక్రవారం తెల్లవారుజామున నాలుగు గంటలకు కందుకూరు తీసుకోవచ్చారు. కందుకూరు పట్టణం సుల్తాన్ మోహిదీన్ నగర్ లో ఉన్న రామయ్య స్వగృహంలో ఆయన పార్థివ దేహాన్ని కొద్దిసేపు ఉంచారు. ఆయనను కడసారి చూసేందుకు పెద్ద ఎత్తున ప్రజలు రావడాన్ని గమనించిన కుటుంబ సభ్యులైన కంచర్ల విజయ శ్రీనివాస్, శాసన మండల సభ్యులు కంచర్ల శ్రీకాంత్‌లు పార్థివ దేహాన్ని ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలకు ఉదయం 6 గంటలకు తరలించారు. ప్రకాశం కాలేజీలో ఉన్న ఆడిటోరియంలో ప్రజల సందర్శనార్థం కంచర్ల రామయ్య పార్థివ దేహాన్ని ఉంచారు. ఉదయం నుంచి రాత్రి వరకు ప్రజలు, ప్రజాప్రతినిధులు రామయ్య అభిమానులు పెద్ద సంఖ్యలో వచ్చి పూలదండలు వేసి నివాళులర్పించడం జరిగింది. కావాలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి,ఎంఎల్‌సి తూమాటి మాధవరావు, శాసనమండలి మాజీ సభ్యులు విటపు బాలసుబ్రమణ్యం, మాజీ మంత్రి దగ్గుపాటి వెంకటేశ్వరరావు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్‌లు ఈదర హరిబాబు, నూకసాని బాలాజీ ,మాజీ మున్సిపల్ చైర్మన్ మంత్రి శ్రీనివాసరావు, టిడిపి కందుకూరు పట్టణ మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వరు, తానికోండ ఆంజనేయులు, ప్రజాశక్తి జనరల్ మేనేజర్ ఎంఎల్‌వి ప్రసాద్,ప్రజాశక్తి ఒంగోలు స్టాఫర్ ఎస్‌వి బ్రహ్మం పాల్గొన్నారు. రామయ్య అంత్యక్రియలు శనివారం సాయంత్రం మూడు గంటలకు ప్రకాశం కాలేజీ ఆవరణలో నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.



నివాళి అర్పిస్తున్న నాయకులు

తొమ్మిది కార్లపై కేసులు

ప్రజాశక్తి-కందుకూరు:నెల్లూరు జిల్లా ఉపరవాణా కమిషనరు బి చందర్ ఆదేశాల మేరకు కందుకూరు పరిధిలో నాన్ ట్రాన్స్పోర్ట్ (సొంత వాహనములు) వాహనములను ట్రాన్స్పోర్ట్ (టాక్సీ) వాహనాలుగా తిరుగుతున్నాయనే ఫిర్యాదు మేరకు నెల్లూరు జిల్లా ఉపరవాణా కమిషనరు ప్రత్యేక బృందం ను ఏర్పాటు చేసి కందుకూరు కు పంపించారు. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా శుక్రవారం 9 కార్ లకు కేసులు రాసి జరిమానా విధించారు.



సమస్యల పరిష్కారమే 'సిఐటియు' లక్ష్యం

ప్రజాశక్తి-బిట్రగుంట

భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు పనిచేస్తుందని మండల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు తుమ్మల సీనయ్య పేర్కొన్నారు. బోగోలు సిఐటియు కార్యాలయంలో జూన్ 22వ తారీఖున జరగబోవు కార్యక్రమంపై శుక్రవారం సిపిఎం, సిఐటియు కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు తుమ్మల సీనయ్య మాట్లాడుతూ సిఐటియు యూనియన్ 1970 లో 30వ తారీఖున ఏర్పడిందని, కార్మికుల ఎన్నో పోరాటాలతో పార్లమెంటు దానిని 1996లో సిఐటియు బోర్డును చట్టం చేయబడిందని తెలిపారు. భవన నిర్మాణ కార్మికులకు రావలసిన హక్కులు ఈ చట్టంలో పొందుపరిచారని, భవన నిర్మాణ కార్మికుల కోసం ప్రత్యేక నిధిని ఏర్పాటు చేశారని తెలిపారు. భవన నిర్మాణ కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భద్రత కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులు ఏర్పాటు చేసిన చట్టంలో కార్మికులకు ప్రమాదవశాత్తు మరణించిన, అంగవైకల్యం చెందిన ,వివాహాలకు, కాన్పులకు ఈ చట్టం ద్వారా ప్రభుత్వం కార్మికులను ఆదుకుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఒంగోలు మండల సీనియర్ నాయకులు తుమ్మల వెంకయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా లేబర్ కోడ్ ను కుదించి కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాసే విధంగా కార్మికుల పని గంటలు పెంచిందని కార్పొరేట్ సంస్థలకు కొంగు బంగారంగా మారిందని తెలిపారు. భవన నిర్మాణ కార్మికులు రోజుకు కష్టపడితే కాని ఇల్లు గడవని పరిస్థితిలో భవన నిర్మాణ కార్మికుల పని చేస్తుంటే వారికి అందవలసిన నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం పక్కదోవ పట్టిస్తుందని, భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల సిఐటియు కార్యదర్శి చల్లా నరహరి, మండల సిఐటియు వైస్ ప్రెసిడెంట్ ఎస్కే బాదుల్లా, మండల సిఐటి ఉపాధ్యక్షులు ఎస్.కె అన్వర్‌భాషా, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఎస్.జిలాని, విజయ్ కుమార్, పడనూతల శాఖ కార్యదర్శి పోట్లూరి శ్రీనివాసులు, విశ్వనాథరావుపేట శాఖ కార్యదర్శి రామయ్య, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

స్థల పరిశీలన

ప్రజాశక్తి-కోవూరు

కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రాంగణంలో ఎపిడబ్ల్యుఐడిసి శాఖ ద్వారా కిచెన్ గార్డ్ ఏర్పాటుకు స్థల పరిశీలన శుక్రవారం జరిగిందని ఎపిఎస్ఇ డబ్ల్యుఐసి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎన్. మహేంద్ర అన్నారు. స్థానిక పాఠశాల ప్రాంగణంలో కిచెన్ గార్డ్ ఏర్పాటుకు ఏ ప్రాంతమైతే బాగుంటుందో ఆ స్థలాలను ఎఇ ప్రవీణ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిచెన్ గార్డ్ ఏర్పాటుకు అవసరమైన అన్ని సౌకర్యాలను తమ శాఖ ద్వారా చేపట్టడం జరుగుతుందన్నారు. వీటిని విద్యార్థులు, ఉపాధ్యాయులు సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని సోఫియా కిరణ్మయి, ఫిజికల్ డైరెక్టర్ పి.సులోచన, పిఇటి వెంకటసుబ్బమ్మ, ఉపాధ్యాయులు ఉన్నారు.

రెడ్‌క్రాస్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-కావలి



తలసేమియా బాధిత చిన్నారులకు రెడ్‌క్రాస్ అందిస్తున్న సేవలు అపూర్వమని కావలి పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు ప్రశంసించారు. శుక్రవారం ఆయన కావలి రెడ్‌క్రాస్ తలసేమియా డే కేర్ సెంటర్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అక్కడ రక్తం ఎక్కించుకుంటున్న తలసేమియా బాధిత చిన్నారులను, వారి తల్లిదండ్రులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన తలసేమియా కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ పామూరు శ్రీధర్, డాక్టర్ టి.రమ్యలతో సమావేశమయ్యి, కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న సేవల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తలసేమియా, సికిల్ సెల్, హేమోఫిలియా బాధితులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు, రక్తమార్పిడి, మందులు, పౌష్టిక ఆహారం దాతల సహకారంతో ఉచితంగా అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ మహోన్నత సేవకార్యక్రమానికి తనవంతు సహకారం అందిస్తానని హామీనిచ్చారు. గౌరవ శాసన సభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించిన ఈ కేంద్రం సేవలు విస్తృతమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం రక్త మార్పిడి చేయించుకున్న చిన్నారులకు మందులు, పౌష్టిక ఆహారం అందించారు. తలసేమియా ఆసుపత్రి నిర్వహణకు విరాళం అందించిన విశ్రాంత విద్యుత్ శాఖ ఎడి ఇ.యం. మధుసూదనరావు తలసేమియా డే కేర్ సెంటర్‌లో చికిత్స పొందుతున్న చిన్నారుల మందులు, పౌష్టిక ఆహార వితరణకు రూ.10వేల విరాళం వైద్యాధికారి డాక్టర్ పామూరు శ్రీధర్‌కు అందించారు. కార్యక్రమంలో కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్, కోశాధికారి ఆరికట్ల మధుసూదనరావు, కార్యదర్శి బి.యస్.ప్రసాద్, ఆర్థిక కమిటీ సభ్యులు పి.కొండలరావు, తలసేమియా కమిటీ సభ్యులు కల్లయ్య, సిబ్బంది శేషమ్మ, తదితరులు పాల్గొన్నారు.

టెర్రస్‌పై నుంచి జారిపడి బాలిక మృతి

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు మండలంలోని లేగుంటపాడు గ్రామానికి చెందిన ఐదేళ్ల బాలిక టెర్రస్‌పై నుంచి ప్రమాదవశాత్తూ కిందపడి తీవ్రంగా గాయపడి, శుక్రవారం మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. వివరాల మేరకు.. బాధిత బాలిక రహేషా (5) స్థానిక నివాసి. అమ్మ స్నానంలో ఉండగా ఈ ఘటన జరిగినట్లు తెలిసింది. మా ఇంటి టెర్రస్ వైపు నుంచి ఒక్కసారిగా పెద్ద శబ్దం వచ్చిందని, బయటికి వచ్చి చూసే సరికి బాలిక కనిపించకపోవడంతో ఆందోళన చెందిన తల్లి బయట రోడ్డులో వెతికినప్పుడు, రహేష చాకుతో ఆడుకుంటుండగా తల గట్టిగా బలంగా తగలడంతో అపస్మార స్థితిలో పడిపోయినట్లు గుర్తించారంటూ బాధితురాలిని చూసిన స్థానికులు వెల్లడించారు. తల భాగంలో తీవ్ర గాయాలుగా ఉండటంతో తల్లిదండ్రులు ఆమెను వెంటనే మోటార్ సైకిల్‌పై నెల్లూరు నారాయణ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ ప్రాథమిక పరీక్షల అనంతరం, మెరుగైన వైద్యం కోసం తిరుపతి సిమ్స్ హాస్పిటల్‌కు తరలించగా, పరిస్థితి విషమంగా ఉండటంతో అక్కడి వైద్యులు ఆమెను చెన్నైకి రిఫర్ చేసినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రస్తుతం రహేష చికిత్స పొందుతోంది. ఈ ఘటనపై తల్లిదండ్రులు గంభీర అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. టెర్రస్‌పై పిల్లలే తీసుకెళ్లారా అక్కడ ఎవరో తోసారాలేక ప్రమాదవశాత్తుగా జారిపడిందా అనే కోణాల్లో విచారణ జరిపించాలని కోరుతున్నారు. బాలికను చాకుతో ఆడించేందుకు ప్రయత్నించారని, ఆటలో ఓ అనూహ్య ప్రమాదం జరిగి ఉండొచ్చని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వైభవంగా బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-వరికుంటపాడు

వరికుంటపాడు మండలం తూర్పు రొంపిదొడ్ల గ్రామంలో వెలసిన శ్రీ మానసా దేవి అమ్మవారి 11వ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు చల్లా వంశస్థులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఉత్సవాలను చూసేందుకు నాలుగు రాష్ట్రాలలో వ్యాపారాల కోసం వెళ్ళినటువంటి చల్లా వంశస్థులు అందరూ అక్కడకు చేరుకొని బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను దగ్గరుండి నిర్వహిస్తున్నారు. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా సంతానం లేని వారికి సంతానం కల్పించే సంతానలక్ష్మిగా మానసాదేవి అమ్మవారిపై అక్కడి ప్రజలకు ఎంతో నమ్మకం ప్రతి ఏటా వెంగమాంబ బ్రహ్మోత్సవాలు అయిపోయిన మరుసటి రోజు నుంచి మానసాదేవి బ్రహ్మోత్సవాలను మూడు రోజులపాటు వైభవంగా నిర్వహిస్తారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించి వచ్చిన భక్తులందరికీ తీర్థప్రసాదాలను పంచిపెట్టారు. గణపతి పూజ, పుణ్యాహవాచనం, నవగ్రహ మండపారాధన, మూల విరాట్‌కు, ఉత్సవమూర్తులకు నవగ్రహాలకు మహా స్నాపనము, పంచామృతాభిషేకం, మంగళ హారతి, తీర్థ ప్రసాదాలు వంటి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించి వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు గోత్రనామాలతో పూజలు నిర్వహించారు. ఆలయాన్ని పలురకాల విద్యుత్ దీపాలంకరణలతోనూ పలురకాల పుష్పాలతోనూ సుందరంగా అలంకరించారు. ఆలయం వద్దకు వచ్చిన భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో చల్లా వంశస్థులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల రెవెన్యూ డే వేడుకలు



ఆత్మకూరు ఆర్‌డిఒ ఆధ్వర్యంలో ఉద్యోగులకు సన్మానం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ప్రజాస్వామ్యంలో రెవెన్యూ శాఖ అత్యంత కీలకమైనదని ఆర్‌డిఒ బి.పావని పేర్కొన్నారు. శుక్రవారం ఆత్మకూరు పట్టణంలోని శుక్రవారం రెవెన్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ అధికారి వారి కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. రిటైర్డ్ తహశీల్దారు పెంచలయ్య, రిటైర్డ్ విఆర్‌ఒ శేషగిరి రావులను ఆర్‌డిఒ పావని తహశీల్దార్ పద్మజా కుమారి శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అందరితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కేకు కట్ చేసి అందరూ సంతోషాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్‌డిఒ పావని మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో రెవెన్యూ శాఖ అత్యంత కీలకమైనదని ప్రతి రెవెన్యూ ఉద్యోగి రోజురోజుకు విజ్ఞానాన్ని పెంపొందించుకుని విధులు నిర్వహిస్తే అద్భుతమైన ఫలితాలు ఉంటాయన్నారు. ప్రతిఒక్క ఉద్యోగి విపత్కర సమయాల్లో ప్రజలు ఇబ్బందులు పడకుండా మన వంతు కృషి చేయాలని ప్రతిఒక్క ఉద్యోగి తమ దగ్గరకు వచ్చిన వారిని గౌరవంగా చూసి వారి పనిని వెంటనే పరిష్కరించవలసిందిగా అందరికీ తెలియజేశారు. కార్యక్రమంలో ఆత్మకూరు తహశీల్దారు పద్మజా కుమారి, డిటి శాంతి స్వరూప్, రాజనారాయణ, ఆర్ఐ కొండయ్య, విఆర్‌ఒలు, విఆర్‌ఎలు, ఆర్‌డిఒ, తహశీల్దార్ ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-దగదర్తి : రెవెన్యూ డే సందర్భంగా రెవెన్యూ శాఖలో పనిచేసి విశ్రాంతి తీసుకుంటున్న డిప్యూటీ తహశీల్దార్ బొలిగర్ల వెంకటరత్నం, విఆర్‌ఒలు ఎస్.శేషగిరి, పి.రామలింగయ్య తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ పి.కృష్ణ శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ బాలాజీ సింగ్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, విఆర్‌ఒలు, విఎఎలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో రెవెన్యూ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి తహశీల్దార్ అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో రెవెన్యూ శాఖ అత్యంత కీలకమైనదని ప్రతి రెవెన్యూ ఉద్యోగి రోజు రోజుకు విజ్ఞానాన్ని పెంపొందించుకొని విధులు నిర్వహిస్తే అద్భుతమైన ఫలితాలు ఉంటాయన్నారు. అనంతరం రెవెన్యూ సర్వీసులో ఉత్తమ సేవలు అందించి పదవీ విరమణ పొందిన గ్రామ రెవెన్యూ అధికారులను గ్రామ సహాయకులను శాలువాలు, పూలమాలతో తహశీల్దార్ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ మల్లికార్జున్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సాయికిరణ్, ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ జనార్ధన్ నాయుడు, టిడిపి మాజీ మండలాధ్యక్షులు నారాయణ, బంకా సుబ్బారెడ్డి, ఎఎస్ఐ నజీర్, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మండల తహశీల్దారు అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో రెవెన్యూ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ జి.వెంకటేశ్వర్లు, ఎం.ఆర్.ఐ. మస్తాన్ వలీ, కంప్యూటర్ ఆపరేటర్ విశ్వనాథ్, విఆర్‌ఒలు, మండల సిబ్బంది, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు : మండల కేంద్రమైన కొడవలూరు తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ డే తహశీల్దార్ కె.స్ఫూర్తిరెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కేక్ కట్ చేసి తోటి ఉద్యోగులకు సిబ్బందికి పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రతిఒక్క ఉద్యోగి సమస్య పరిష్కరించే దిశగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సారంగిపాణి, ఆర్ఐ హైమావతి, విఆర్‌ఒలు, విఆర్‌ఎలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : రెవెన్యూ డే సందర్భంగా బోగోలు తహశీల్దార్ వారి కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ డే కార్యక్రమాన్ని తహశీల్దార్ శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థ ఔనత్యాన్ని వివరిస్తూ, రెవెన్యూ శాఖ ద్వారా ప్రజలకు అందే వివిధ రకాల సేవలు గురించి ప్రజలకు అవగాహన కల్పించామని తెలిపారు. రెవెన్యూ శాఖలో సేవలందించి ఉద్యోగ విరమణ చేసిన గ్రామ రెవెన్యూ అధికారి తిరగాబతిన మాల్యాద్రి వారిని సత్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీయుత జిల్లా సర్వే అధికారి వై.నాగశేఖర్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే కావలి, ఆర్.శ్రీనివాస రావు, డిప్యూటీ తహశీల్దార్ భరత్, కార్యాలపు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : స్థానిక ఆర్.డి.ఒ. కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ డే సందర్భంగా విశ్రాంత రెవెన్యూ ఉద్యోగులను పిలిపించి ఘనంగా సత్కరించారు. వారికీ శాలువాలు కప్పి, పూలమాలలు వేసి, మొమెంటోలు అందజేసి గౌరవించారు. కార్యక్రమంలో ఆర్.డి.ఒ. ఎం.సన్నీ వంశీకృష్ణ, తహశీల్దారు పి.శ్రావణ్ కుమార్, పరిపాలన అధికారి ఆర్.సూర్యనారాయణ సింగ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-దుత్తలూరు : దుత్తలూరు మండల కార్యాలయ ఆవరణలో తహశీల్దార్ యనమల నాగరాజు ఆధ్వర్యంలో శుక్రవారం రెవెన్యూ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెవెన్యూ రికార్డ్స్ గురించి ప్రజలకు విస్తతంగా తెలియజేయండి రెవెన్యూ డిపార్ట్మెంట్‌కు మరొక పేరు మదర్ డిపార్ట్మెంట్ అయిన రెవెన్యూ శాఖ అన్ని శాఖలతో కూడా సమన్వాయం చేసుకుంటూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించడంలోనూ, ప్రజలకు సంబంధించిన ఏదైనా సమస్యలు వచ్చినప్పుడు ఈ రెవెన్యూ శాఖ ముందు ఉంటుందని అటువంటి రెవెన్యూ శాఖ గొప్పతనాన్ని అందరూ తెలుసుకునేలా చేయాలని కనుక ఈ రెవెన్యూ డే అనే ఒకరోజును పురస్కరించి ఇచ్చిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, రేషన్ డీలర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే రెవెన్యూ శాఖలో ఉద్యోగం రావడమే అదృష్టమని తహశీల్దార్ సిహెచ్ సుబ్బయ్య అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం రెవెన్యూ డే సందర్భంగా ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎంపిడిఒ శ్రీహరిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వంలో ఎన్ని శాఖలు ఉన్నా రెవెన్యూ శాఖకు ఒక ప్రత్యేకత ఉందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్లు బషీర్, సురేష్, మధుసూదన్ రావు, రిటైర్డ్ తహశీల్దార్ సురేంద్ర, మండల సర్వేయర్ రమేష్ గౌడ్, గ్రామ రెవెన్యూ అధికారి నాగేశ్వరరావు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో రెవెన్యూ శాఖ ఉద్యోగులు, విఆర్‌ఒలు, విఆర్‌ఎలు ఉన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

వర్షపు నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి-అనంతసాగరం

మండల కేంద్రంలో బిసి కాలనీకు వెళ్లే దారిలో వర్షపు నీళ్ళు నిలవకుండా చర్యలు తీసుకోవాలని సిపిఎం ఆధ్వర్యంలో మండల అభివృద్ధి అధికారికి, పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి అన్వర్ బాషా మాట్లాడుతూ బిసి కాలనీసులకు సైడ్ కాలువలు, సిమెంట్ రోడ్డు నిర్మించి రోడ్డు పై వర్షపు నీళ్ళు నిలబడకుండా చర్యలు తీసుకోవాలని సిపిఎం ఆధ్వర్యంలో గత రెండు రోజుల నుండి ఇంటింటికి తిరిగి సంతకాలు సేకరించామన్నారు. ఆ సంతకాలతో కూడిన ప్రజల విన్నపాన్ని ఎంపిడిఓకు అందజేశామన్నారు. బిసి కాలనీలో కెనరా బ్యాంకు, రెండు ప్రయివేటు పాఠశాలలు ఉన్నాయి. ఎప్పుడూ స్కూల్‌కు వెళ్లే విద్యార్థులతో, బ్యాంక్ పని మీద వచ్చే వారితో రద్దీగా ఉంటుందన్నారు. అయితే గతంలో వేసిన సిమెంట్ రోడ్డు దెబ్బతిని గోతులు పడుతున్నాయన్నారు. అలాగే వర్షం పడితే నీళ్ళ వర్షపు నీళ్ళు నిలబడి పోతున్నాయని తెలిపారు. దాని వల్ల ప్రజలు ఆ మార్గంలో వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. సైడ్ కాలువలు, సిమెంట్ రోడ్డు నిర్మించాలని, రాబోయేది వర్షాకాలం కావున వర్షపు నీళ్ళు రోడ్ల పై నిలబడకుండా చర్యలు తీసుకొని సమస్యను త్వరగా పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు డాక్టర్ సుబ్బారాయుడు, సిపిఎం అనంతసాగరం కార్యదర్శి జక్రయ్య, మీరా మొహిద్దీన్, మెడతాటి నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్‌కు కార్మికుల వినతి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మున్సిపల్ పారిశుధ్య కాంట్రాక్ట్ కార్మికులందరికీ తల్లికి వందనం ద్వారా మా పిల్లలకు చదువుకునేందుకు ప్రభుత్వం పథకాన్ని అమలు చేయాలని మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు స్థానిక మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులు మాట్లాడుతూ ఆత్మకూరు మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరికీ G.O MS no..26 ద్వారా Lr ROC, No.22/2025/N ఉత్తర్వుల ద్వారా పిల్లల చదువుల నిమిత్తం ప్రభుత్వం ప్రకటించిన తల్లికి వందనం పథకాన్ని మున్సిపల్ కార్మికులందరికీ వర్తించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ను కోరినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్‌రాజు, కార్మికులు గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేస్తున్న ట్రస్ట్ చైర్మన్ కంచి పరమేశ్వర్‌రెడ్డి

నోట్ పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని 1 నుంచి 5వ తరగతి వరకు చదివే 89 పాఠశాలల విద్యార్థులకు శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నిత్యాన్నదాత కంచి పరమేశ్వర రెడ్డి దాతత్వంతో షుమారు రూ.4 లక్షలు విలువైన నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. విద్యాభివృద్ధికి వారు చేస్తున్న సేవలను ఘనంగా కొనియాడారు. నిత్యాన్నదాత కంచి పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యాభివృద్ధి ద్వారానే మంచి సమాజాన్ని నిర్మించగలమని, ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి అందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ ప్రతిభ కనపరిచిన మండలంలోని అన్నిపాఠశాలల విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులు అందజేస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో డివిజనల్ అభివృద్ధి అధికారి రమణయ్య, తహశీల్దారు అనిల్ కుమార్ యాదవ్, ఎంపిడిఒ నాగేంద్ర ప్రసాద్, జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు సోమవరపు భాస్కర్ రెడ్డి, చుంచులూరు, చిలకపాడు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విజయభాస్కర్, మారుతి కుమార్, విశ్రాంత మండల విద్యాశాఖాధికారి జొన్నా సత్యనారాయణ, ఆత్మకూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కుడుమల సుధాకర్ రెడ్డి, తెలుగు భారతి సేవా సమితి ప్రతినిధులు శేషారెడ్డి, యానాది రెడ్డి, నరసింహారెడ్డి, గోవిందరెడ్డి, వెంకటరెడ్డి, ప్రసాద్ రెడ్డి, వెంకటేశ్వర్లు, వెలిశెట్టి నారాయణరావు, రవీంద్ర కుమార్, మహేశ్వర రెడ్డి, సురేంద్ర రెడ్డి విజయభాస్కరరెడ్డి, రవీంద్ర రెడ్డి, రాజేంద్ర కుమార్, మండలంలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలు భేష్..

ప్రజాశక్తి-కోవూరు : కోవూరులోని వచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం జరుగుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ పర్వీన్, మండల టిడిపి అధ్యక్షుడు కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పాఠశాలలోని ఏజెన్సీ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడమే కాకుండా ప్రభుత్వం విడుదల చేసిన మెనూలో లేని కూరలు కూడా పెడుతున్నారని, ఇందుకు ఏజెన్సీ వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఇదే స్ఫూర్తిని నిరంతరం కొనసాగించాలని వారు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని సోఫియా కిరణ్మయి, ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, కూటమి నేతలు బెల్లంకొండ విజయకుమార్, సాయిరెడ్డి, నాటకరాణి వెంకట్, బాల రవి, ఎం.సుధాకర్, పోలిశెట్టి సుబ్బారావు, గాదిరాజు అశోక్ కుమార్ ఉన్నారు.



మాట్లాడుతున్న జొన్నలగడ్డ వెంకమరాజు

ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే 'యోగాంధ్ర'

– సిపిఎం విమర్శలు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే ప్రభుత్వాలు యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జొన్నలగడ్డ వెంకమ రాజు విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చి ఏడాదిగా గడిచినా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రయత్నాలు చేయలేదన్నారు. బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలోని సిపిఎం కార్యాలయం నుండి తహశీల్దారు కార్యాలయం వరకు మోడీ గోబ్యాక్ అంటూ శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రెండు ప్రభుత్వాలు ఈ రెండు ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కారన్నారు. దేశంలో ఎన్నో సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయన్నారు. ఈ సమస్యల నుంచి ప్రజలను పక్కదోవ పట్టించేందుకు ఒక ప్రణాళిక ప్రకారం యోగాంధ్ర వంటి కార్యక్రమాలతో మభ్యపెడుతున్నారన్నారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి పోతంశెట్టి శ్రీనివాసులు, మండల కార్యదర్శి గండవరపు శ్రీనివాసులు, చల్లకొలుసు మల్లికార్జున, సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

తూ.తూ. మంత్రంగా సచివాలయం

- సచివాలయం ఉన్నా.. తప్పని తిప్పలు..

ప్రజాశక్తి-జలదంకి

అధికారులకు తమ గోడు వెళ్లబోసుకునే అర్జీల కోసం ప్రజలు అవస్థలు పడుతున్న వైనం మండలంలోని అన్నవరం పంచాయతీలోని గ్రామ సచివాలయంలో వెలుగు చూసింది. గ్రామ స్వరాజ్యం పేరుతో గ్రామాల్లోని ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు గ్రామ సచివాలయ వ్యవస్థను గత ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అందుకు అవసరమైన సిబ్బందిని సామాగ్రిని ఏర్పాటు చేసింది. ప్రజలు వ్యయ ప్రయాసాలకు లోను కాకుండా ఉండేలా సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టింది. ప్రస్తుత ప్రభుత్వం కూడా కొద్దిపాటి మార్పులతో ఈ వ్యవస్థను కొనసాగిస్తూ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా సిబ్బంది నడుచుకోవాలంటూ ఆదేశాలు జారీ చేసింది. అయితే ప్రభుత్వ ఆదేశాలు గత రెండు నెలల నుండి అన్నవరం సచివాలయంలో అమలు కావడం లేదంటూ ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. ఇక్కడ సచివాలయం ఉన్నప్పటికీ ప్రజా సమస్యల పరిష్కారానికి అవసరమైన అర్జీలు దొరకనందున ఇతర ప్రాంతాలకు అర్జీదారులు పరుగులు పెట్టాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు నెలల నుండి ప్రింటర్ బాగోలేదన్న సాకుతో సిబ్బంది తమపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వాపోతున్నారు. అన్నవరం సచివాలయం పరిధిలో అన్నవరం గ్రామ పంచాయతీతోపాటు గోపన్నపాలెం పంచాయతీ కూడా ఉంది. అన్నవరం పంచాయతీలోని దాసరి అగ్రహారం గ్రామస్తులు, గడ్డంవారిపాలెం గ్రామస్తులు, గోపన్నపాలెం గ్రామస్తులు ఇక్కడి సచివాలయానికి రావాలంటే 6, 7 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి ఉంది. అలాగే అన్నవరం పంచాయతీ పరిధిలోని ఎస్‌టి కాలనీ, ఎస్‌సి కాలనీ, వాసులు ఇక్కడికి రావాలంటే రెండు మూడు కిలోమీటర్లు నడక సాగించాల్సి ఉంది. ప్రయాసాలకోర్చి తీర ఇక్కడకు వచ్చాక ప్రింటర్ పనిచేయడం లేదు. ఎక్కడికైనా వెళ్లి అర్జీలు



తెచ్చుకుంటే స్వీకరిస్తామంటూ తిప్పి పంపుతున్నారని ఆవేదన చెందుతున్నారు. దాంతో ఇదిలేక మళ్ళీ జలదంకి కావలి ప్రాంతాలకు వెళ్లి తమకవసరమైన అర్జీలను తీసుకొని వచ్చి ఇక్కడ సచివాలయంలో ఇవ్వాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక గంటలోపు అర్జీ ద్వారా తమ సమస్యలను అధికారులకు విన్నవించుకోవాల్సినా తాము ఇక్కడ సిబ్బంది నిర్వాకం వల్ల మూడు నాలుగు రోజులు సమయం పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు నెలల నుండి ఇదే తంతు ఈ సచివాలయంలో కొనసాగుతుందని ప్రజలు వాపోతున్నారు. ఉన్నతాధికారులైన స్పందించి తమకు తిప్పలు తప్పించాలని వేడుకుంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రజలకు తిప్పలు తప్పించాల్సి ఉంది.

ఎండిఒ తగిన చర్యలు చేపట్టాలి.. : సిపిఎం

అన్నవరం గ్రామ సచివాలయంలో నెలకొన్న ప్రజా అవస్థలపై ఎంపిడిఒ సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని జలదంకి మండలం సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, కుల వివక్ష పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక సిబ్బంది నిర్లక్ష్య ధోరణిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు ఎక్కడ పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరారు.

'యోగాంధ్ర'ను విజయవంతం చేద్దాం..

ప్రజాశక్తి-కావలి



యోగా చేస్తున్న కావలి ఎంఎల్‌ఎ క్రిష్ణారెడ్డి

11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కావలి పట్టణంలోని మినీ స్టేడియంలో కావలి పురపాలక సంఘం ఆధ్వర్యం లో శనివారం ఉదయం 6 గంటలకు నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ఎంఎల్‌ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి శుక్రవారం పిలుపు నిచ్చారు. రాష్ట్ర అభివృద్ధి ప్రధాత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యం మలో జరిగే "యోగాడే" కార్యక్రమానికి విశాఖపట్నా నికి ప్రధాని నరేంద్ర మోడీ రానున్నారని తెలిపారు. కావలి ప్రాంతంలో జరిగే ఈ యోగాడేను విజయ వంతం చేద్దామని, ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ యోగా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. యోగాతో శారీరక దృఢత్వం, మానసిక వికాసం, శరీర పరిపుష్టిత కలగడమే కాకుండా మానసిక ఒత్తిడి నుంచి త్వరితిగతిన బయట పడే ఒక గొప్ప విద్య అని అన్నారు. రోజుకి 30 నిమిషాల పాటు మనందరం యోగా చేయగలిగితే సగం జబ్బులు మనకి తగ్గుతా యని చరిత్ర చెబుతుందని, అందుకనే ముఖ్యమంత్రి యోగాను ప్రతిష్టాత్మకం గా తీసుకొని ప్రతి ఇంటా నిర్వహించా లని, ప్రజలు ప్రశాంతంగా జీవించాలని, ఆరోగ్యవంతులుగా జీవించాలని, మానసిక ఒత్తిడికి లోనుకాకుండా సుఖంగా జీవించడం కోసం యోగా ఒక వైద్యంగా భావించారని తెలిపారు. కావలిలో నిర్వహించే యోగాలో నియోజకవర్గ ప్రజలు, ఉద్యోగస్తులు, రాజకీయ పార్టీలకు అతీతంగా అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ప్రజాశక్తి-సంగం : స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో యోగా దినోత్సవంపై ఎంపిడిఒ షాలెట్ మీడియాతో మాట్లాడారు. 21వ తేదీ జరిగే జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని అధికారులు, ప్రజలు విజయవంతం చేయాలని సూచించారు. మండలంలోని 13 సచివాలయ పరిధిలో 117 ప్రాంతాలలో యోగా దినోత్సవం నిర్వహిస్తామన్నారు. అందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.



నివాళులర్పిస్తున్న ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్

కంచర్ల రామయ్య మృతికి సంతాపం

ప్రజాశక్తి-వరికుంటపాడు

ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల అధినేత డాక్టర్ కంచర్ల రామయ్య మృతి తీరని లోటు అని ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దిన రామయ్య లేడు అన్న మాట వినడానికే బాధగా ఉందని టిడిపి మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు జెడ్‌పిటిసి రావిళ్ల నాగేంద్ర శుక్రవారం ఆయన మృతదేహాన్ని సందర్శి నివాళులర్పించారు. మృతదేహాన్ని సందర్శించి ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్ ను ఓదార్చారు. మంచి మనసున్న వ్యక్తి జర్నలిస్టుగా ఆయన సేవలను ప్రజలకు అందించి తీరని లోకాలకు వెళ్లిన రామయ్యకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు. వారివెంట క్లస్టర్ ఇన్‌ఛార్జి పోక మహేశ్వరరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు లక్ష్మీనారాయణ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

బస్‌షెల్టర్ లేక ఇబ్బందులు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండల పరిధిలోని బస్టాండ్‌లో బస్‌షెల్టర్ లేక నానా అవస్థలు పడుతున్నామని, ఈ ప్రాంతానికి విచ్చేస్తున్న సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న యాత్రికులు, ప్రయాణికులు మండలంలోని ఇతర గ్రామాల ప్రజలు పత్రికాముఖంగా వాపోయారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయాంలోనూ, ఈ ప్రభుత్వంలోనూ మంత్రి పదవులు అయితే అనుభవిస్తున్నారు ఈ ప్రాంత ఎంఎల్‌ఎలు, కానీ ఇక్కడ అభివృద్ధి మాత్రం అందని ద్రాక్ష పండులాగా ఉందని, ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఖాజా నాయబ్ రసూల్, అమ్మాజాన్ దర్గాకు భక్తుల తాకిడి ఉన్నప్పటికిని, ఈ ప్రదేశంలో మెరుగైన వసతులు లేక కనీసం బస్సు షెల్టర్ కూడా లేక ఎర్రటి ఎండలో ప్రయాణికులు పడుతున్న అవస్థలు,



షెల్టర్ లేక చెట్టుకింద ప్రయాణికులు ఇక్కట్లు

అక్కడ ఉన్నటువంటి షాపులు దగ్గర పడి కాపులు చూస్తుంటే హృదయ విధారకంగా ఉందని వాపోయారు. ఇకనైనా సంబంధిత అధికారులు, నాయకులు ఈ విషయాన్ని గమనించి బస్సు షెల్టర్ అయినా, ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-సంగం

మండలంలో వెంగారెడ్డిపాలెం గ్రామంలోని సాయిబాబా ఆలయంలో ఆలయ ధర్మకర్త సర్పంచ్ ఆనం ప్రసాద్ రెడ్డి 6వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేకంగా హోమాలు చేసి సాయిబాబాకు అభిషేకాలు, కుంభాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామి వారిని పరిమళ పుష్పాలతో అలంకరించి పూజలు నిర్వహించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

'సక్షం' స్థాపన దినోత్సవం

ప్రజాశక్తి-కావలి

కావలి తుమ్మలపెంట రోడ్డులోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం సక్షం స్థాపన దినోత్సవం జరిగింది. సాక్షమ్ సంస్థ జూన్ 20వ తేదీ 2008వ సంవత్సరంలో నాగపూర్‌లో నూతనంగా స్థాపించబడింది. ఇప్పుడు సక్షం సంస్థ దేశావ్యాప్తంగా దివ్యాంగులకు ఎన్నో సహకారాలను అందిస్తుంది. ఈ సంస్థాపన కార్యక్రమం ముఖ్య అతిథులుగా లాయర్ సాయి ప్రసాద్, కావలి వెలుగు సి.సి. చిరంజీవి, సక్షమ్ కార్యకర్తలు పి.నాగమణి, ఎమ్.వేణుగోపాల్ రావు, జి.తిరుపతి స్వామి, అమరావతి, సుబ్బారావు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరి
శాసనసభ్యులు
కాకర్ల సురేష్
ఏడాది పాలన

ప్రజాశక్తి

శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు

శనివారం 21 జూన్ 2025

ప్రత్యేక అనుబంధం
12 పేజీలు

Advt Feature

నియోజకవర్గంలో రూ.150 కోట్లతో అభివృద్ధి పనులు

- కాకర్ల సురేష్, ఉదయగిరి శాసనసభ్యులు



ప్రజాశక్తి - ఉదయగిరి
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో ఉదయగిరి నియోజకవర్గంలో 150 కోట్లతో అభివృద్ధి పనులు చేసినట్లు ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్ 'ప్రజాశక్తి'కి తెలిపారు. శాసనసభ్యులుగా ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా 'ప్రజాశక్తి'తో ఆయన మాట్లాడుతూ ప్రజల ఆశలను, ఆకాంక్షలను నెరవేర్చేందుకు, వారి నమ్మకాన్ని నిజం చేసేందుకు కృషి చేసినట్లు పేర్కొన్నారు. పాలనను గాడిలో పెట్టి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వేసినట్లు వివరించారు. నియోజకవర్గంలో ప్రతి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేశారన్నారు. చిన్న, పెద్ద తేడా లేకుండా, కులమతాలకు, రాగద్వేషాలకు అతీతంగా అందర్నీ కలుపుకుపోయానన్నారు. మెట్ట ప్రాంత అభివృద్ధే ధ్యేయంగా ఈ ఏడాది కాలంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు ప్రయత్నించానన్నారు.

మిగతా 2వ పేజీలో





ఉదయగిరి నియోజకవర్గంలో

రూ.150 కోట్లతో అభివృద్ధి పనులు

కాకర్ల సురేష్ శాసనసభ్యులు



వనమహోత్సవం రోజున మొక్క నాటుతున్న ఎంఎల్ఎ కాకర్ల సురేష్





ఉదయగిరి నియోజకవర్గంలో పర్యటిస్తున్న మంత్రి ఆనం, ఎంఎల్ఎ కాకర్ల సురేష్



శాశ్వత సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలను అభినందిస్తున్న ఎంఎల్ఎ కాకర్ల సురేష్

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం వచ్చిన తొలి ఏడాది కాలంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యువ నాయకులు లోకేష్ బాబు సహకారంతో నియోజకవర్గంలోని 143 పంచాయతీల్లో రూ.33 కోట్లతో సిమెంట్ రోడ్ల నిర్మాణం. ఎంపి నిధుల ద్వారా రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు రూ.10 లక్షల నిధులతో సిసి రోడ్లు, నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రూ.1.5 కోట్ల నిధులతో సిసి రోడ్లు నిర్మాణాలు చేపట్టామని ఎంఎల్ఎ కాకర్ల సురేష్ తెలిపారు. రూ .30 కోట్లతో కలిగిరి వయా కొండాపురం మీదగా వలేటివారిపాలెం వరకు డబు ల్ రోడ్డు నిర్మాణంలో భాగంగా తొలి విడత గా కలిగిరి నుండి కొండాపురం వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించామన్నారు. రూ.20కోట్లతో చాకలికొండ రోడ్డు, రూ.10 కోట్లతో నియోజకవర్గంలో అవసరమైన చోట నూతన బిటి రోడ్లు, మరమ్మతుల పనులు చేపట్టామన్నారు. మరో రూ.60 కోట్లతో నియోజకవర్గంలో ఆర్ అండ్ బి రోడ్ల నిర్మాణం, మరమ్మతుల కోసం ప్రతిపాదనలు పంపామన్నారు.

ఉదయగిరిలోని ఆనకట్ట అభివృద్ధి కొరకు రూ.15 కోట్లు గత ప్రభుత్వం కేటాయించి సుమారుగా రూ 5కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతూ ఆగిపోయినవి ఆనకట్ట అభివృద్ధి గురించి మరలా ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లి రూ.9కోట్లతో ఆనకట్ట పనులను తిరిగి ప్రారంభించామన్నారు. ఎప్పటినుండో పరిష్కారానికి నోచుకోనటువంటి రూ.1.5కోట్లతో వింజమూరు మండలంలోని బట్టు వారి పాలెం బ్రిడ్జి నిర్మాణం రూ .1.75 కోట్ల తో కలిగిరి నుండి సంగం రూ.1.80 కోట్ల తో వరికుంటపాడు మండలంలోని కొండాయపాలెం నుండి పామూరు పల్లి తొడుగుపల్లి వరకు రోడ్ల నిర్మాణ పనులు చేపట్టామన్నారు. ఉదయగిరి నుండి నందవరం రోడ్డుకు జాతీయ హెూదా కల్పించాలని నేను మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కేంద్ర ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లాము. జాతీయ రహదారి 565లో కలిసే విధంగా వింజమూరు వయా చాకలికొండ మీదగా తిమ్మారెడ్డిపల్లి వరకు రూ 2.5 కోట్ల తోరోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించాలి అన్నారు.జిల్లాలోని మెట్ట ప్రాంతంగా పేరుందిన ఉదయగిరి నియోజకవర్గంలోని ఫ్లోరైడ్ సమస్యకు పరిష్కారం చూపుతూ ప్రజలందరికీ రక్షిత మంచినీటిని సరఫరా చేయాలనే ఉద్దేశంతో పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో 42 మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాబోవు కాలంలో ప్రతి 50 కుటుంబాలను ఒక యూనిట్‌గా తీసుకొని వారి కోసం మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తామన్నారు.అదేవిధంగా కిడ్నీ వ్యాధిగ్రస్తులు డయాలసిస్ కొరకు 130 కిలోమీటర్ల దూరంలో ఉన్న నెల్లూరుకు వెళ్ళవలసి ఉండేది దీనికి తక్షణ పరిష్కారంగా వింజమూరు కేంద్రంగా ప్రభుత్వ హాస్పిటల్ లో డయాలసిస్ కేంద్రాన్ని మంత్రి సత్య కుమార్ చేత ప్రారంభించడం జరిగిందన్నారు ఉదయగిరి లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను 100పడకలకు విస్తరించాలని ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపామన్నారు. నియోజకవర్గంలోని 8మండలాల్లో గోకులం షెడ్ల నిర్మాణాలు విద్యుత్తు సమస్యలపైన మంత్రి గొట్టిపాటి రవి దృష్టికి తీసుకెళ్లి తక్షణమే పరిష్కారం మార్గాలను చూసుకుంటూ సిబ్బంది కొరత లేకుండా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం చేసేలా చూస్తున్నామన్నారు.

ప్రభుత్వంలోని అన్నీ విభాగాల వారీగా రివ్యూ మీటింగులు నిర్వహించి సమస్యలను పరిష్కరిస్తున్నాను. ఉదయగిరి నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలు ప్రస్తుతం ఆత్మకూరు కావలి కందుకూరు మూడు రెవిన్యూ డివిజన్ల పరిధిలో ఉన్నది ఈ మొత్తం నియోజకవర్గాన్ని ఒకే రెవిన్యూ డివిజన్ కేంద్రంగా వింజమూరులో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా సానుకూలమైన స్పందన వచ్చినది త్వరలోనే కార్యాచరణ మొదలవుతుందన్నారు. నియోజకవర్గంలోని నిరుద్యోగులకు ఉపాధి కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం సహకారంతో కలిగిరి మండలంలోని పోలంపాడు కమ్మవారిపాలెం గ్రామాలలో 22 టన్నుల సామర్థ్యంతో 2 సిఎన్‌జి ఫ్యాక్టరీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఏ చిన్న అవకాశాలు వచ్చిన ఉపాధి కల్పనలో భాగంగా వచ్చే పెట్టుబడీదారులకు మన నియోజకవర్గంలో పెద్దపీట వేస్తామన్నారు. విద్యకు మొదటి ప్రాధాన్యతగా రూ.5 కోట్లతో ఉదయగిరిలో డిగ్రీ కాలేజీ నూతన భవన నిర్మాణం, మరమ్మతులు నియోజకవర్గంలోని రూ.1కోటితో ఎస్సీ హాస్టల్స్ రూ.25 లక్షలతో బీసీ హాస్టల్స్ లో వసతుల కల్పన పనులను చేపట్టామన్నారు. నియోజకవర్గంలో 4 కస్తూరిబా గాంధీ బాలికల



కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, ఆదర్శ పాఠశాల దగ్గర సిమెంట్ రోడ్డును ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ కాకర్ల సురేష్

విద్యాలయాలకు,5 ఆదర్శ పాఠశాలకు లకు వెళ్లే అప్రోచ్ రోడ్డు సరిగా లేక విద్యార్థులు,వారి తల్లిదండ్రుల అసౌకర్యాన్ని గుర్తించి రూ .69 లక్షలతో సిమెంట్ రోడ్డు రోడ్డు నిర్మాణం చేపట్టామన్నారు. రూ. 2 కోట్ల మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రజలను ఆదుకున్నామన్నారు. నియోజకవర్గంలోని 149కి పైగా ఉన్న చెరువులకు, గండిపాలెం, సోమశిల, రాళ్లపాడు, మోపాడు ప్రాజెక్టులకు ఎక్కడ చిన్నపాటి సమస్యలు లేకుండా ఎన్నికల జరిపి తద్వారా ప్రతి చెరువులను ప్రాజెక్టులను పర్యవేక్షించే బాధ్యతను కమిటీల వారికి అప్పజెప్పడం జరిగిందన్నారు. రూ .4 కోట్లతో మైనర్ చెరువుల మరమ్మతులు చేపట్టామన్నారు. ఇంకా అవసరమైన చెరువుల మరమ్మతుల కోసం నిధులను తెప్పించుకునే విధంగా ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. వెలిగొండ ప్రాజెక్టులో అంతర్భాగమైన పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ పనులను తిరిగి ప్రారంభించాలని ముఖ్యమంత్రి, జల వనరుల శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లాను దానికి ఆయన సానుకూలంగా స్పందించి త్వరలోనే ప్రారంభిద్దామని హామీ ఇచ్చారు. మొబైల్ సిగ్నల్స్‌కు ఇబ్బంది పడుతున్న గ్రామాలను గుర్తించి కొత్తగా20 టవర్లను ఏర్పాటు చేయాలని టెలికం శాఖకు ప్రతిపాదనలు పంపానన్నారు.ఉదయగిరి నియోజకవర్గాన్ని టూరిజం స్పాట్‌గా అభివృద్ధి చేయడం కోసం రూ.1కోటితో ఉదయగిరి కోట రోడ్డు విస్తరణ, రూ.6.90 కోట్లతో నర్రవాడ వెంగమాంబ పేరంటాల దేవస్థానం అభివృద్ధి పనుల కొరకు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సహకారంతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినామన్నారు. రూ.4కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. 75శాతం నిధులు తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్టు ద్వారా, 25శాతం నిధులు గ్రామ ప్రజలు దాతల సహకారంతో వింజమూరు మండలం గుండెమడకల గ్రామంలోని శ్రీ సీతారామస్వామి దేవస్థానం కోటి రూపాయలతో పునర్నిర్మాణం చేపట్టామన్నారు .

సిద్ధేశ్వరం ఉదయగిరి కోట, వెంగమాంబ దేవస్థానంలను టూరిజం హబ్‌గా ఏర్పాటు చేసేందుకు అవసరమైన నిధుల కోసం ప్రతిపాదనలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. నియోజకవర్గంలో 12 వేల లబ్ధిదారులను గుర్తించి ఇల్లు నిర్మించుకునే విధంగా చూస్తున్నామన్నారు. నల్లగొండ, లెక్కల వారి పాలెం గ్రామాల్లో అక్రమ గ్రావెల్, లైసెన్సు లేని వైట్ క్వార్జ్ త్రవ్వకాలను అగ్రిగోల్డ్ భూముల్లోని యూకలిప్టస్, ఇతర కలపలను లూటీ జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.సిఎం నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకులు లోకేష్ పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ ఆదేశానుసారం నియోజకవర్గంలో 97వేలు పైచిలుకు పార్టీ సభ్యత్వాలు, 53 శాశ్వత సభ్యత్వాలు చేసి 175 నియోజకవర్గాల్లో ఉదయగిరికి 12వ స్థానం దక్కిందన్నారు. నియోజకవర్గంలో జరిగే ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో కార్యకర్తలను భాగస్వామ్యులుగా చేస్తూ ప్రత్యక్షంగా 63 వేల మంది మందిని కలవడం జరిగిందని ఆయన చెప్పారు. ఈ కృషిలో భాగస్వాములైన నియోజకవర్గంలోని ప్రతి తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తకు ఈ సందర్భంగా ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఆయన అన్నారు.



విజమూరులో జరిగిన మినీ మహానాడులో ఏడాది అభివృద్ధిపైన మాట్లాడుతున్న ఎంఎల్ఎ కాకర్ల సురేష్



ఉదయగిరి నియోజకవర్గంలో పర్యటిస్తున్న మంత్రి సత్యకుమార్, ఎంఎల్ఎ కాకర్ల సురేష్


శుభాకాంక్షలు
మల్లె లాంటి మంచి మనసుతో.. అందరికీ ఆత్మీయుడుగా..
సామాజిక సేవా కార్యక్రమాల్లో తోడునీడగా.. ఉదయగిరి నియోజకవర్గాన్ని
అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మా ప్రియతమ శాసనసభ్యులు
శ్రీ కాకర్ల సురేష్ గారు ఏడాది పాలనను దిగ్విజయంగా పూర్తి చేసుకున్న
శుభ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు
చల్లా వెంకటేశ్వర్లు
టిడిపి జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి
బొమ్మరాజుచెరువు
కోడూరు నాగిరెడ్డి
టిడిపి పట్టణ అధ్యక్షులు, వింజమూరు
యు.ఎస్.ఎల్.కుమారి
సర్పంచ్, చాకలకొండ గ్రామ పంచాయతి
దిండు మహేష్ - సంధ్య
మాజీ ఎంపీటీసీ, చాకలకొండ
తెలుగుదేశం పార్టీ - వింజమూరు మండలం


శుభాకాంక్షలు
మల్లెపువ్వులాంటి మంచి మనస్సుతో.. కల్మషంలేని వ్యక్తిత్వంతో.. అందరికీ ఆత్మీయుడుగా
కార్యకర్తలకు తోడూ.. నీడగా.. ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా నిరంతరం
కృషి చేస్తున్న మా ప్రియతమ ఉదయగిరి నియోజకవర్గ
శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ గారు
ఏడాది పాలన దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా
హృదయపూర్వక శుభాకాంక్షలు
మూలే వీరారెడ్డి
టిడిపి నాయకులు, ఉదయగిరి.


హార్థిక శుభాకాంక్షలు
చెరగని చిరునవ్వే ఆభరణం.. తరగని ఆత్మవిశ్వాసం ఆయుధం.. ప్రగతి సాధన ఆయన నైజం.. ప్రజా సంక్షేమం ఆయన లక్ష్యం..
మాకు అత్యంత ఆప్తులు మా ప్రియతమ నేత ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ గారు
ఏడాది పాలనను దిగ్విజయంగా పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు
గోపవరపు చిన రమణారెడ్డి
టిడిపి మండల ప్రధాన కార్యదర్శి
టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు, క్రిష్ణంపల్లి గ్రామం
కల్లూరి వెంకట సుబ్బారెడ్డి
నీటిసంఘం అధ్యక్షులు
క్రిష్ణంపల్లి గ్రామం
ఆర్.నరసింహా రావు
టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు
గండిపాలెం
అనంతశెట్టి ఏడుకొండలు
టిడిపి నాయకులు
జి.చెరువుపల్లి గ్రామం
కుక్కపల్లి నరసింహా నాయుడు
సీనియర్ టిడిపి నాయకులు
కోటాయపల్లి గ్రామం
వాడకొప్పు మాల్యాద్రి
మాజీ సర్పంచ్
ఆర్లపడియ గ్రామ పంచాయతి
సయ్యద్ జామ్రూద్
జాఫర్ మొహిద్దీన్
మాజీ సర్పంచ్
దాసరపల్లి గ్రామ పంచాయతి
శ్రీ కాకర్ల సురేష్ గారు
శాసనసభ్యులు, ఉదయగిరి
తెలుగుదేశం పార్టీ - ఉదయగిరి మండలం

ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాల దృశ్య మాలిక



వింజమూరులో డయాలసిస్ కేంద్రం ప్రారంభం



జి.కొండారెడ్డిపల్లెలో సిమెంటు రోడ్లు ప్రారంభం



ప్రజల వినతులను స్వీకరిస్తూ..



కావలి కాలువ ద్వారా సాగునీరు విడుదల




అన్న క్యాంటీన్‌కు శంకుస్థాపన



వీపీఆర్ ట్రస్ట్ ద్వారా మినరల్ వాటర్ ప్రారంభం



ఉదయగిరి - హైదరాబాద్ సూపర్ లగ్జరీ బస్సుల ప్రారంభం



జలదంకి మండలంలో పెన్షన్ల పంపిణీ..

సాగునీటికే మొదటి ప్రాధాన్యత

– గండిపాలెం ప్రాజెక్టు వైస్ చైర్మన్ కుమ్మిత రమణారెడ్డి

ప్రజాశక్తి - ఉదయగిరి



గండిపాలెం చెంచురామయ్య జలాశయం కుడి ఎడమ కాలువల ద్వారా సాగునీరు చివరి ఆయకట్టు రైతుకు నీరు అందేలా కాలువలను శుభ్రం చేయించడం జరిగిందని గండిపాలెం ప్రాజెక్ట్ చైర్మన్ అడుసుమల్లి వెంకటసుబ్బయ్య, వైస్ చైర్మన్ కుమ్మిత రమణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల కష్టాలు రైతు బిడ్డకే తెలుసు అనేదానికి నిదర్శనంగా వ్యవసాయ కుటుంబం నుంచి శాసనసభ్యులుగా ఎన్నికైన కాకర్ల సురేష్ వ్యవసాయరంగం మీద ఉన్న మక్కువ తో చివరి ఆయకట్టు రైతు కు గండిపాలెం ప్రాజెక్ట్ నీరు అందించే విధంగా రూ.15 లక్షలతో కాలువల్లో ఉన్న తుంగ, పీచు వంటి వ్యర్థ పదార్థాలను తొలగించి ప్రాజెక్టు పరిధిలోని చివరి ఆయకట్టు రైతుకు నీరు అందేలా కాలువలను శుభ్రం చేయించడం జరిగిందన్నారు. అంతేకాకుండా రైతులకు అవసరమగు విత్తనము నుండి పంట కోత ధాన్యం కొనుగోలు చేసేందుకు రైతు కేంద్రాల ద్వారా విత్తనాలు పురుగు మందులు ఎరువులను అందజేస్తూ ప్రతి పంట కొనుగోలు చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశారన్నారు. రైతుకు ఎటువంటి సందేహం అవసరం వచ్చిన వ్యవసాయ అధికారులు రైతు కేంద్ర సిబ్బంది అనునిత్యం అందుబాటులో ఉండేలా రైతు కేంద్రాలలో సిబ్బంది అందుబాటులో ఉంచారన్నారు.



ఉత్తేజంగా 'మహానాడు'కు..

మహానాడుతో కేడర్‌లో నూతన జోష్..

ప్రజాశక్తి - వింజమూరు

43 వసంతాల తెలుగుదేశం మన ఆత్మ గౌరవానికి ప్రతిరూపముగా కడప నగరంలో జరిగిన మహానాడు ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం కార్యకర్తలలో నూతన జోష్ నింపిందని శాసనసభ్యులు కాకర్ల సురేష్ తెలిపారు. నియోజకవర్గంలోని 143 గ్రామ పంచాయతీల నుండి 200 బస్సులు 400 కార్లతో 20వేల మందితో కడప మహానాడుకు వెళ్లామని మహానాడుకు విచ్చేసిన ప్రతి కార్యకర్తకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పక్కా ప్రణాళికతో ప్రతి బస్సుకు ఒక ఇన్‌ఛార్జిని నియమించి మధ్యాహ్నం రాత్రికి బస్సులోకి భోజన కిట్లను అందించామన్నారు. కడప మహానాడు నియోజకవర్గ టిడిపి కార్యకర్తల్లో నూతనోత్తేజాన్ని నింపిందని చరిత్రలో ఈ మహానాడు నిలిచిపోతుందని ముఖ్యంగా యువతలో ఈ మహానాడులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకులు, మంత్రి నారా లోకేష్ ప్రసంగంలో ప్రవేశపెట్టిన పథకాలకు యువత ఆకర్షితులయ్యారన్నారు. నియోజకవర్గాన్ని రానున్న కాలంలో అందరి సహకారంతో అభివృద్ధి పథంలో నడిపేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

గ్రామ కమిటీల ద్వారానే అభివృద్ధి

ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్

ప్రజాశక్తి - ఉదయగిరి



గ్రామకమిటీలను ఎన్నుకుంటున్న ఎంఎల్ఎ కాకర్ల సురేష్

గ్రామసీమలు అభివృద్ధి చెందాలన్నా.. ప్రజలకు సుస్థిర సుపరిపాలన అందాలన్నా .. గ్రామ కమిటీలే కీలకమని మొదటి నుంచి భావించేవాడినని శాసనసభ్యులు కాకర్ల సురేష్ తెలిపారు. దానికి అనుగుణంగానే తాను శాసనసభ్యులుగా గెలిచిన మొదటి ఏడాది కాలంలో నియోజకవర్గంలోని 143 పంచాయితీలకు గానూ 100 గ్రామ పంచాయతీలో నూతన గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి ప్రజల ఆదరణ పొందామన్నారు. ఉదయం 3 గ్రామపంచాయతీలు, సాయంత్రం 3 గ్రామాల్లో రచ్చబండల వద్ద గ్రామ కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. ఈ గ్రామ కమిటీల ఏర్పాటు కార్యక్రమంలో పార్టీ కోసం నిజంగా సేవచేసిన కార్యకర్తలను, సభ్యత్వాలు చేయించిన కార్యకర్తలను, ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో పోలింగ్ బూత్‌లలో ఏజెంట్లుగా పాల్గొన్న వారిని అభినందించాం. ఆ గ్రామాల్లో జరిగే అభివృద్ధి పనులను వేగంగా కార్యరూపం దాల్చడానికి ఎక్కడ ఏ పని చేస్తే బాగుంటది అనే అంశాలను కూడా ఆ గ్రామ కమిటీలకే పూర్తి హక్కులను కల్పించి వాటికి కావాల్సిన నిధులను రాబట్టుకోవడానికి తనతోపాటు ఆ గ్రామ కమిటీలు పార్టీ కార్యాలయానికి రోజువారి అనుసంధానం చేసి ప్రభుత్వ యంత్రాంగంతో మాట్లాడి గ్రామసీమలో అభివృద్ధి జరిగేలా చూస్తున్నామన్నారు. ప్రధానంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యువ నాయకులు మంత్రి నారా లోకేష్ ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేయడమే ఈ కమిటీల బాధ్యతని ఆయన తెలిపారు.



గ్రామాభివృద్ధి ధ్యేయం

- చాకలికొండ గ్రామ పంచాయతీ సర్పంచ్ యుఎస్ఎల్ కుమారి

ప్రజాశక్తి-వింజమూరు

చాకలికొండ గ్రామపంచాయతీని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సహకారంతో ఏడాది కాలంలో పలు అభివృద్ధి పనులు చేపట్టామని సర్పంచ్ యు.ఎస్.ఎల్ కుమారి చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో రూ.12 లక్షలతో బీసీ కాలనీ, గొల్లవారిపల్లె గ్రామాల్లో సైడ్ కాలువల నిర్మాణం. రూ.30 లక్షలతో పంచాయతీ పరిధిలో సిమెంట్ రోడ్లనిర్మాణం చేపట్టామన్నారు. 100 గడపలు ఉన్న ఎస్సీ ఎస్టీ కాలనీలో రక్షిత మంచినీటి కొరకు మినరల్ వాటర్ ఏర్పాటు చేయవలసి ఉన్నది రానున్న కాలంలో ఎమ్మెల్యే సహకారంతో దానిని కూడా పూర్తి చేస్తామని తెలిపారు. మా గ్రామాభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యేకి ప్రత్యేకమైన అభినందనలు.



ఆకర్షణీయంగా పంచాయతీలోని గ్రామాలు

- పుల్లాయపల్లి మాజీ సర్పంచ్ పోకల ప్రభాకర్ రెడ్డి



ప్రజాశక్తి-ఉదయగిరి

శాసనసభ్యులు సురేష్ పల్లె పండుగ కార్యక్రమంతో పంచాయతీలోని గ్రామాలు సిసి రోడ్లతో ఆకర్షణీయంగా నిలిచాయని పుల్లాయపల్లి మాజీ సర్పంచ్ పోకల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పుల్లాయపల్లి పంచాయతీ శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో అన్నివిధాల ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అభివృద్ధి చెందుతుందని పంచాయతీ జిల్లాలోని ఆదర్శంగా శాసనసభ్యులు కాకర్ల సురేష్‌తోనే నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా పంచాయతీలు రెండు సిసి రోడ్లను సుమారు రూ.పది లక్షల వ్యయంతో నిర్మించి గ్రామాలను కొత్త రూపులను దిద్దారన్నారు. శాసనసభ్యులు కాకర్ల సురేష్ సూచనలతో పంచాయతీలు అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. దానికి పంచాయతీలోని ప్రజలు శాసనసభ్యులు కాకర్ల సురేష్ అభినందనలు తెలుపుతున్నారన్నారు. జరిగిన మహానాడు చరిత్రలోనే ఆదర్శంగా యువతకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సారథ్యంలో నిలిచిందన్నారు.

అభివృద్ధి, సంక్షేమంపై 'కాకర్ల' అడుగులు

- టిడిపి నియోజకవర్గ బీసీసెల్ అధ్యక్షులు మతకాల శ్రీనివాసులు



ప్రజాశక్తి-ఉదయగిరి

రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నియోజకవర్గంలో శాసనసభ్యులు కాకర్ల సురేష్ అభివృద్ధి సంక్షేమం రెండుకలుగా భావించి అడుగులేస్తున్నారని టిడిపి నియోజకవర్గ బీసీసెల్ అధ్యక్షులు మతకాల శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీలకు అన్ని రంగాల్లో పెద్దపీట వేస్తున్నారని అదే తరహాలో నియోజకవర్గంలో బీసీలకు శాసనసభ్యులు కాకర్ల సురేష్ పెద్దపీఠం వేస్తూ బీసీలు అందరిని ఐక్యత చేసేందుకు తనవంతు కృషి చేస్తున్నారన్నారు. పంచాయతీలో పల్లె పండుగ కార్యక్రమం సందర్భంగా సుమారు రూ.11 లక్షలు విలువచేసే సిసి రోడ్లు నిర్మాణాలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఏడాది కాలంలోనే పంచాయతీలో అనేక అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారం ప్రత్యేక శ్రద్ధ చూపుతూ చెరువులు గ్రామాల అభివృద్ధి కోసం నూతన కమిటీలతో ముందుకు సాగుతు నాయకులు కార్యకర్తలు యువతలో నూతన ఉత్తేజాన్ని నింపుతున్నారు. ఇలాంటి వ్యక్తి రెండో ఏడాదిలో కూడా మరింత అభివృద్ధితో ముందుకు సాగాలని మొదటి ఏడాదిపాలన పూర్తయిన సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

కలిగిరి - కొండాపురం డబుల్ రోడ్డు

- కలిగిరి నుండి వలేటివారిపాలెం వరకు 45 కిలోమీటర్లు డబుల్ రోడ్డుకు ప్రతిపాదనలు

- తొలి విడతలో కలిగిరి నుంచి కొండాపురం వరకు 19.6 కిలోమీటర్లకు ప్రభుత్వ ఆమోదం

- పనులను ప్రారంభించిన ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్

ప్రజాశక్తి-కలిగిరి

ఉదయగిరి నియోజకవర్గంలోని మెట్టప్రాంత వాసుల కల ఎట్టకేలకు సహకారం అవుతుంది కలిగిరి మండలం నుంచి కొండాపురం మీదగా కందుకూరు నియోజకవర్గంలోని వలేటివారిపాలెం మండలం వరకు సుమారు 45 కిలోమీటర్ల దూరం 17 ప్రధాన గ్రామాలను కలుపుతూ రెండు లైన్ల రహదారి నిర్మాణానికి ప్రణాళిక రూపొందించారు. అయితే మొదటి విడతలో కలిగిరి మండలం నుంచి కొండాపురం మండలంలోకి సుమారు 19.6 కిలోమీటర్ల దూరం రెండు లైన్ల రహదారికి సుమారు రూ.30కోట్లు మంజూరయ్యాయి. వాస్తవానికి ఏ ప్రాంతమైన అభివృద్ధి చెందాలంటే అక్కడ రహదారి సదుపాయాలు బాగున్నట్లే నని నిర్ధారించుకోవాలి. రవాణా సదుపాయాలు అభివృద్ధి చెందకపోతే మండలం కూడా అభివృద్ధికి నోచుకోదు.



కలిగిరి - వలేటివారిపాలెం శిలాఫలకం ప్రారంభం

ఈ పరిస్థితుల్లో కొండాపురం మీదగా మరో రెండు మండలాలను కలుపుతూ రెండు లైన్ల రహదారి మంజు రువ్వడం ఈ పనులు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ శంకుస్థాపన చేయడంతో అటు రైతులు ఇటు మండల వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కలిగిరి నుంచి వలేటివారిపాలెం సుమారు 45 కిలోమీటర్ల దూరం ఉంది. జిల్లా కేంద్రం నెల్లూరుకి దాదాపు 90 కిలోమీటర్ల దూరం ఉంది. మండలం నుంచి పట్టణాలకు వెళ్లాలంటే రవాణా సౌకర్యాలు సక్రమంగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మెట్ట ప్రాంత కావడంతో పొగాకు, శనగ, మినుము, పెసర తదితర మెట్ట పంటలను అధికంగా సాగు చేస్తుంటారు. ఆయాపంటల ఉత్పత్తులను అమ్ముకునేందుకు కలిగిరి, కందుకూరు ప్రాంతాలకు తరలించవలసి వస్తుంది. ఈ ప్రాంతంలోని రహదారులు సింగిల్ రోడ్డు కావడంతో తరచూ పలు ప్రమాదాలు జరుగుతున్నాయి.



ముమ్మరంగా జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులు

జిల్లాలోని ఎక్కువగా వెనకబడిన మండలం గా ఉన్న కొండాపురం మండలంలోని చింతల దేవిలో పశు సంవర్ధక క్షేత్రం ఏర్పాటు చేసి జాతీయస్థాయిలో జాతీయ కామధేను పునరుత్పత్తి కేంద్రం నిర్వహిస్తున్నారు. దాంతో మండలానికి కొంతమేరకు రహదారి కనెక్టివిటీ పెరిగింది. కలిగిరి మండలం నుంచి కొండాపురం మండలంలోకి సుమారు 19.6 కిలోమీటర్ల దూరం వెళ్లాలంటే నరకప్రాయంగా ఉంది. ఈ నేపథ్యంలో రెండు లైన్ల రహదారికి రూ.30 కోట్లు మంజూరు కావడం, ఈ పనులకు సంబంధించి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పైలాన్ ఆవిష్కరించారు. పనులు కూడా ప్రారంభమైన నేపథ్యంలో త్వరగా పనులు పూర్తి చేసి రహదారి సౌకర్యం కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ప్రత్యేక గ్రీవెన్స్‌డేకు అపూర్వ స్పందన



బొమ్మరాజు-చెరువు పార్టీ ఆఫీసులో ప్రత్యేక గ్రీవెన్స్

ప్రజాశక్తి-వింజమూరు

నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహణపైశాసనసభ్యులు కాకర్ల సురేష్‌కు అపూర్వ స్పందన. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి వాటినీ కార్యరూపం దాల్చడానికి బొమ్మరాజు చెరువులోని పార్టీ ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక గ్రీవెన్స్ ను నిర్వహిస్తూ నియోజకవర్గ ఎనిమిది మండలాల సుదూర ప్రాంతాల నుండి వచ్చే ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పార్టీ కార్యాలయంలో జాగ్రత్త తీసుకుంటూ ప్రజల నుండి వచ్చే సమస్యలను అర్జీ రూపంలో సానుకూలంగా స్వీకరిస్తూ వాటికి పరిష్కారం మార్గాలను వెతుకుతూ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు వెళ్తూ ఆయా గ్రామ కమిటీలను ఆ సమస్యలలో భాగస్వామ్యం చేస్తూ రాత్రి పొద్దుపోయే వరకు కూడా స్పెషల్ గ్రీవెన్స్ నిర్వహించిన దాఖలలో ఉన్నాయి అంతే కాకుండా గ్రీవెన్స్‌కు రాలేని వారి కోసం వాట్సాప్ గ్రీవెన్స్ ఏర్పాటు చేశారు. దానిని పార్టీ కార్యాలయంలో నిరంతరము పర్యవేక్షిస్తూ వాటి ద్వారా వచ్చే అర్జీల్లో వచ్చే సమస్యలను గుర్తించి వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చూస్తూ అటు ప్రజల మన్నులను పొందుతూ కార్యకర్తలకు గ్రామ సమస్యలు తక్షణమే పరిష్కరిస్తూ ఆనాటి ఎన్‌టి రామారావు పాలన గుర్తు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న శాసనసభ్యులు కాకర్ల సురేష్‌కు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలుపుతున్నారు.

మెట్టప్రాంతం అభివృద్ధి కోసం అసెంబ్లీలో గళమెత్తిన ఎంఎల్ఎ కాకర్ల



ప్రజాశక్తి-వింజమూరు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏర్పాటుచేసిన అసెంబ్లీ సమావేశాల్లో మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గ సమస్యలపై గళమెత్తిన శాసనసభ్యులుగా నియోజకవర్గ ప్రజల మన్ననలను అందుకున్నారు. ఇప్పటివరకు జరిగిన రెండు సెక్షన్లలో సుమారు రెండు గంటల మేర ఉదయగిరి నియోజకవర్గ సమస్యలను అసెంబ్లీ దృష్టికి తీసుకు వెళ్లడం ప్రధానంగా మెట్ట ప్రాంతమైన ఉదయగిరి అభివృద్ధి కోసం నియోజకవర్గంలో చింతలదేవి కామదేను ప్రాజెక్టు, రెవిన్యూ డివిజన్ కేంద్రం, విద్యుత్ సమస్యలు, డయాలసిస్ కేంద్రం, నిరుద్యోగులకు ఉపాధి కల్పన కోసం పరిశ్రమల నిర్మాణం ఉదయగిరి నందవరం రోడ్డు, నిరుపయోగంగా ఉన్న ఎన్టీఆర్ సృజల స్రవంతి పథకంద్వారా రక్షత మంచినీటి సరఫరాట్యాంకర్లు ట్రాక్టర్ల పునరుద్ధరణ గురించి, సాగు తాగునీరు విద్యా వైద్య, పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ ఆగిన పనుల గురించి అసెంబ్లీలో గల మెత్తిన నేతగా నియోజకవర్గ ప్రజల ఆదరణలతో పాటు మన్నులను పొందుతున్నారని గ్రామ గ్రామాన వాడలలో ప్రజల చర్చించుకుంటున్నారు.

రూ.10 లక్షలతో గ్రామాభివృద్ధి



- వాడ కొప్పు మాల్యాద్రి

ప్రజాశక్తి - ఉదయగిరి

మండల పరిధిలోని ఆర్లపడియ గ్రామపంచాయతీ లోని అంతర్గత గ్రామాలను అభివృద్ధి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలో శాసనసభ్యులు కాకర్ల సురేష్ సహకారంతో గ్రామంలో 10 లక్షలతో 3 సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపట్టామనీ మాజీ సర్పంచ్ వాడ కొప్పు మాల్యాద్రి తెలిపారు. రానున్న కాలంలో ఎమ్మెల్యే సహకారంతో గ్రామంలో రక్షిత మంచినీటి కొరకు ఒక మినరల్ వాటర్ ప్లాంట్ కు మంజూరు చేయాలని కోరామన్నారు. తల్లి దీవెనతో గ్రామంలో విద్యార్థులు తల్లుల ముఖంలో ఆనందాలు నింపడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు శాసనసభ్యులు కాకర్ల సురేష్ కి విద్యార్థిని విద్యార్థులు తల్లులు అభినందనలు తెలుపుతున్నారన్నారు. గ్రామ అభివృద్ధికి సహకరించిన శాసనసభ్యులకు పంచాయతీ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపి ఏడాదిపాలన శుభాకాంక్షలు తెలిపారు.

అభివృద్ధి కాకర్ల సురేష్‌తోనే సాధ్యం

ప్రజాశక్తి - ఉదయగిరి



కృష్ణం పల్లి నీటి సంఘ అధ్యక్షులు కల్లూరి వెంకటసుబ్బరెడ్డి



గ్రామ కమిటీ అధ్యక్షులు గోపవరపు చిన్న రమణారెడ్డి

నియోజవర్గ అభివృద్ధి గ్రామాల అభివృద్ధి ఎంఎల్ఎ కాకర్ల సురేష్ తోనే సాధ్యమవుతుందని కృష్ణం పల్లి నీటి సంఘ అధ్యక్షులు కల్లూరి వెంకటసుబ్బరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు గోపవరపు చిన్న రమణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 40 ఏళ్ల చరిత్రలో అభివృద్ధికి నోచుకోని గ్రామాలు నేడు కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో ఇంతవరకు పరిష్కారం కానీ గ్రామ సమస్యలు పరిష్కారం తోపాటు సిసి రోడ్లు నిర్మాణాలతో కలకలాడుతున్నాయన్నారు. ప్రతి గ్రామంలో ప్రతి కుటుంబం సంతోషంతో ఉండాలంటే త్రాగు సాగునీరు అవసరమని ప్రతి పంచాయతీలకు నీటి సంఘం అధ్యక్షులు ఏర్పాటు చేసి అటు గ్రామాలను మెట్ట ప్రాంత రైతన్నల వలసలు నివారించేందుకు రైతే రాజులు చేసేందుకు ప్రతి పంచాయతీలో నేటి సంఘ అధ్యక్షులు ఏర్పాటు చేశారన్నారు. అలాగే కుల మతాలు రాజకీయాలు అతీతంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యువ నాయకులు లోకేష్ ప్రవేశపెట్టిన సూపర్ 6 పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించేందుకు గ్రామ కమిటీలను ఏర్పాటు చేశారన్నారు. ఇంకా మరింత అభివృద్ధి చెందాలంటే అది ఒక్క ఎంఎల్ఎ కాకర్ల సురేష్‌తోనే సాధ్యమని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతాం..



- గండిపాలెం గ్రామ కమిటీ అధ్యక్షులు ఆర్.నరసింహారావు

ప్రజాశక్తి - ఉదయగిరి

శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో పంచాయతీని జిల్లాలోని ఆదర్శంగా ఉండేలా తీర్చిదిద్దుతామని గండిపాలెం గ్రామ కమిటీ అధ్యక్షులు ఆర్.నరసింహారావు తెలిపారు. గండిపాలెం ప్రజల కోసం ఆయకట్టు రైతుల కుటుంబాల సంక్షేమ కోసం గండిపాలెం రిజర్వాయర్ కుడి ఎడమ కాలువల నీటి ఏర్పాటుపై సొంత నిధులు వెచ్చించిన ఘనత శాసనసభ్యులు కాకర్ల సురేష్‌కే దక్కిందన్నారు. ఇప్పటికే పల్లె పండుగ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా సుమారు రూ.13.8 లక్షలతో రెండు సిసి రోడ్లను ఏర్పాటు చేసిన ఘనత కూడా శాసనసభ్యులకు దక్కిందన్నారు. గోకుల షెడ్లు కాలువ పూడిక తీత పనులు చేయించి వాటిని వాడుకులోకి తీసుకొచ్చిన ఘనత కాకర్ల సురేష్‌కు దక్కిందన్నారు. ఎప్పటికప్పుడు గ్రామాల అభివృద్ధి పై సమీక్షిస్తూ ప్రజల సమస్యల పరిష్కరిస్తూ ప్రధాన సమస్యలను గుర్తించి వెంటనే వారికి పరిష్కారం మార్గాలు చూపుతున్న శాసనసభ్యులు కాకర్ల సురేష్ ప్రజల ఆదరణ పొందుతున్నారన్నారు. మరి మరింతగా గ్రామాల అభివృద్ధికి గ్రామ కమిటీ లు ఏర్పాటు చేశారన్నారు. ఉదయగిరి అభివృద్ధి చెందాలంటే అది ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని అది కూడా శాసనసభ్యులు కాకర్ల సురేష్ తోనే అన్ని విధాల అభివృద్ధి సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



ఎంఎల్ఎ 'కాకర్ల'తోనే అభివృద్ధి సాధ్యం




- కుక్కపల్లి నరసింహనాయుడు

ప్రజాశక్తి - ఉదయగిరి

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాది కాలంలో మండలంలోని ఆర్లపడియ గ్రామ పంచాయతీలోని కోటాయిపల్లి గ్రామంలో శాసనసభ్యులు కాకర్ల సురేష్ సహకారంతో రూ.14లక్షలతో అభివృద్ధి పనులు చేశామని టిడిపి సీనియర్ నాయకులు కుక్కపల్లి నరసింహనాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో రూ.3.90 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణం, రూ.2.30 లక్షలతో గోకులం షెడ్డు, రూ.8లక్షలతో మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మాణ పనులు చేపట్టామన్నారు. పంచాయతీలో అవ్వ తాతల ముఖంలో ఆనందం చూసేందుకు తెల్లవారుజామున రూ.4వేల పెన్షన్ పంపిణీ, ఒకరోజు కూలి మానుకొని రేషన్ పంపిణీ బియ్యం బండి కోసం ఎదురుచూపులు లేకుండా ఒకటవ తేదీ నుండి 15వ తేదీల్లోగా ఎప్పుడైనా తెచ్చుకునేలా గ్రామంలోని రేషన్ డీలర్లకు పంపిణీ చేసే కార్యక్రమం ఇవ్వడంపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, శాసనసభ్యులు కాకర్ల సురేష్ కు గడపగడపలో ఆదరణ దీవెనలు వెల్లవెత్తుతున్నాయని ఆయన తెలిపారు. ముఖ్యంగా రానున్న కాలంలో ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని మరింతగా అభివృద్ధి చేసి ఇతర పంచాయతీలకు ఆదర్శంగా నిలుపుతామని తెలిపారు. ఈ సందర్భంగా దిగ్విజయంగా ఏడాది పాలనను శాసనసభ్యులు పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.



కాకర్ల ఛారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు



నిరుపేద నూతన వధూవరులకు పెళ్లి కానుక




వృత్తి శిక్షణా కేంద్రం ప్రారంభం



వృద్ధులకు ఆర్థిక చేయూత



కుట్టుమిషన్ శిక్షణ పొందుతున్న మహిళలతో మాట్లాడుతూ..



సంజీవనీ రథం ద్వారా వైద్య సేవలు



వికలాంగులకు ఆర్థిక చేయూత



క్రికెట్‌లో గెలుపొందిన వారికి బహుమతి ప్రదానం



ఇల్లు కాలిపోయిన వారికి ఆర్థిక సహాయం

కర్రలతో కళాకృతులు..

ప్రజాశక్తి-ఉదయగిరి:ప్రాణం లేని కర్రలు ఆ మహిళల చేతుల్లో అందమైన ఆకృతులుగా రూపు దిద్దుకుంటాయి. వారు చెప్పినట్లు మెలి తిరుగుతాయి. వారి నైపుణ్యంతో మెరుగులద్దు కుంటాయి. ప్రాణమున్న బొమ్మల్లా మారి ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటాయి. ఉదయగిరి కర్ర నగిషీలు దేశ విదేశాల్లోనూ ఆదరణ పొంది పేరు ప్రఖ్యాతలు తెచ్చి పెడుతున్నాయి. జీవం పోసుకున్న ఈ కర్రలు వందల మంది కుటుంబాలకు జీవనాధారమయ్యాయి.

నెల్లూరు జిల్లా ఉదయగిరిలోని దిలాపర్ భాయ్ వీధికి చెందిన అబ్దుల్ బషీర్ అంతరించిపోతున్న కళను బతికిస్తున్నాడు. తన పూర్వీకుల వద్ద కర్రతో కళాకృతులు చేసే హస్తకళను 60 ఏళ్ల క్రితం నేర్చుకున్నాడు. వారసత్వంగా వస్తున్న ఈ పనిని ఉపాధిగా మార్చుకున్నాడు. తొలుత ఆయన ప్రయత్నానికి ఎన్నో ఇబ్బందులు ఎదురయ్యాయి. కొనుగోలు లేక, ఆదాయం పడిపోయి నష్టాలను భరించాడు. కష్టాలను అధిగమిస్తూ ముందుకు వెళ్లాడు. అప్పట్లో ఈ విద్యను నేర్చుకునేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో 25 ఏళ్ల క్రితం తన ఇద్దరు కూతుళ్ల గౌసియాబేగం, షాహీదాలకు ఈ కళను నేర్పించారు. ఆ వస్తువుల నైపుణ్యానికి అబ్బురపడిన తిరుపతి లేపాక్షి వారు బషీర్‌కు రాష్ట్రస్థాయి అవార్డు అందజేశారు. దీంతో తరువాత ఈ కళకు కొంత ప్రాచుర్యం లభించింది.

తన తండ్రి నుంచి వారసత్వంగా అందిపుచ్చుకున్న ఈ హస్తకళ ద్వారా గౌసియాబేగం పదిమందికి ఉపాధి కల్పించాలనుకుంది. తాను నేర్చుకున్న నైపుణ్యాన్ని చుట్టూ ఉన్న ఇద్దరు, ముగ్గురు ముస్లిం మహిళలకు నేర్పించింది. అలా ఇప్పుడు వందల మంది మహిళలు ఈ కళను నేర్చుకుంటున్నారు. వీరంతా ఒకచోట చేరి చెక్కముక్కలను వివిధ రకాల ఆకృతులతో వస్తువులు తయారు చేస్తున్నారు.

150 రకాల వస్తువుల తయారీ

చైతన్యజ్యోతి వెల్ఫేర్ సొసైటీ సహకారంతో ఉడెన్, కట్లరీ ఉత్పత్తి నగిషీ కేంద్రాన్ని 25 ఏళ్ల క్రితం ప్రారంభించారు. హస్తకళలు, జౌళిశాఖ ఆర్థిక సాయంతో సొంతంగా ఒక రేకుల షెడ్డు ఏర్పాటు చేసుకున్నారు. కొన్ని యంత్రాల సహాయంతో నైపుణ్యానికి మరింత పదును పెట్టి ఉత్పత్తి పెంచారు. అడవి కర్రలతో పలు రకాల వస్తువులను తయారు చేయడంపై కొంతమంది మహిళలకు శిక్షణ ఇచ్చారు. ఈ మహిళలంతా



ఉదయగిరికి సమీపంలో దుర్గం అటవీ ప్రాంతం నుంచి నర్ది, బిల్లా, కలివి, బిక్కి, దేవదారు చెట్ల నుంచి అవసరమైన ముడికర్రను తెచ్చుకుంటారు. రంపపు యంత్రాలతో చెక్కను ముక్కలుగా చేసి గరిటెలు, ఫోర్క్‌లు, పాత్రలు, ట్రేలు, స్లిక్స్, హెయిర్ క్లిప్స్, బొమ్మలు, చిన్న డైనింగ్ టేబుళ్లు, మ్యాట్లు, చిన్న గ్లాసులు, హాట్ బాక్స్‌లు, వంట పాత్రలు, ప్లేట్లు, బుట్టలు, పిల్లలు ఆడుకునే ఆట వస్తువులు.. ఇలా 150 రకాల పైగా వస్తువులు తయారు చేస్తున్నారు.

పలుచోట్ల ప్రదర్శనలు

గౌసియాబేగం వీటిని వివిధ ప్రాంతాల్లో జరిగే ప్రదర్శనల్లో స్టాల్స్ ఏర్పాటు చేసి అక్కడ విక్రయించేవారు. వచ్చిన సొమ్మును వస్తువులు తయారు చేసిన మహిళలంతా మొదట్లో సమానంగా పంచుకునేవారు. ఈ కృషి ఫలితంగా గౌసియాబేగం రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందారు. రెండుసార్లు ఆమెకు రాష్ట్రస్థాయి అవార్డు లభించింది. ఈ కళను నేర్చుకునే మహిళల సంఖ్య క్రమంగా పెరగడంతో ఎవరికి వారు ఎన్ని వస్తువులు తయారు చేశారో గుర్తించి దాన్ని బట్టి రూ.200 నుంచి 500 వరకూ కూలి డబ్బులు ఇస్తున్నారు. ఇలా సుమారు 250 మంది మహిళలు ఈ నగిషీ కేంద్రంపై ఆధారపడి జీవిస్తున్నారు. ఈ వృత్తిపై ఆసక్తి ఉన్న వారికి నాబార్డ్, హ్యాండ్‌క్రాఫ్ట్ సంస్థ ద్వారా ఆరు నెలలు స్టైఫండ్ ఇచ్చి శిక్షణ ఇస్తున్నారు.

మారుతున్న కాలానుగుణంగా వినియోగదారుల అభిరుచులకు పెద్దపీట వేస్తూ కళను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు నగిషీ కేంద్రం నిర్వహణ బాధ్యతను గౌసియాబేగం తన కుమారుడు జాకీర్‌హుస్సేన్‌కు అప్పగించారు. జాకీర్ ఈ బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి ఈ హస్తకళను ఇతర రాష్ట్రాల్లోనూ కొత్త కొత్త డిజైన్లతో ప్రదర్శిస్తున్నాడు. జనంలో ఆదరణ పెరగడంతో 2016 నుంచి వస్తువులను ఆన్‌లైన్ ద్వారా అందుబాటులో ఉంచారు. న్యూఢిల్లీలో గతేడాది ఫిబ్రవరిలో జరిగిన ఓ ప్రదర్శనలో వీరి స్టాల్‌ను ప్రధాని మోదీ సందర్శించారు. ఉదయగిరి హస్తకళ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ వస్తువుల కొనుగోలుకు ఆర్డర్లు బాగా వస్తున్నాయని, కానీ మిషనరీ లేకపోవడంతో పూర్తిస్థాయిలో ఆర్డర్లు తీసుకోవడం లేదని షేక్ గౌసియాబేగం అంటున్నారు.

ప్రభుత్వ ప్రోత్సాహం ఇవ్వాలి

మహిళలు చేతులతో రోజంతా పనిచేసినా వారికి తగినంత ఆదాయం రావడం లేదు. ఆధునిక యంత్రాలు ఉంటే ఉత్పత్తి పెరిగి ఆదాయం పెంచుకునే అవకాశముంది. పనిలేక బాధపడుతున్న ముస్లిం మహిళలకు ఉపాధి కల్పించాలని ఈ నగిషీ కేంద్రాన్ని ప్రారంబి ంచాం. వీరితో ఉత్పత్తి తక్కువ జరుగుతుంది. అయినా వారి కుటుంబాలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ కేంద్రాన్ని నడుపుతున్నాం. దీన్ని మరింత అభివృద్ధి చేయటానికి ప్రభుత్వం ప్రోత్సాహం ఇవ్వాలి.

-





ప్రజాశక్తి-వరికుంటపాడు

రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలతో పాటు మెట్ట ప్రాంతాలను అభివృద్ధి వైపు నడిపించాలంటే ఆయా ప్రాంతాల్లో పుష్కలంగా సాగునీటి వనరులు అందుబాటులోకి తీసుకురావాలని 2004లో అప్పటి ముఖ్యమంత్రి వై.యస్. రాజశేఖర్ రెడ్డి సంకల్పించారు. అందులో భాగంగానే జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసేందుకు వెలుగొండప్రాజెక్టులో అంతర్భాగమైన పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టును నియోజకవర్గ పరిధిలోని వరికుంటపాడు మండలం పెద్దిరెడ్డిపల్లిలో రిజర్వాయర్ నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు. వెంటనే టెండర్లు వేయగా ఎంఆర్‌కెఆర్ కంపెనీ వారు పదకొండు వందల కోట్లకు టెండర్ దక్కించుకున్నారు. ఈ ప్రాజెక్టును సత్వరమే ప్రారంభించాలని 2004లో వై.యస్. రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అప్పటి నుండి 2009 వరకు శరవేగంగా పనులు సాగాయి. ఆయన మరణాంతరం పనులు నత్తనడక తలపించాయి. ప్రస్తుతం ఈ ప్రాజెక్టు కొంత మేర పనులు పూర్తి కాగా, మరికొంత మేర అరవై ఎనిమిది శాతం ప్రాజెక్టు పనులు పూర్తయ్యాయి. ఈ ప్రాజెక్టును రెండు టి.యం.సి. ల నీటినిల్వ సామర్థ్యంతో, 1650 మీటర్ల పొడవుతో, 32 మీటర్ల ఎత్తులో నిర్మాణం చేస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు శ్రీశైలం ప్రాజెక్టు ఎగువ భాగాన మిగులు జలాలను నల్లమల, సాగర్ నుంచి 139 కిలోమీటర్ల పొడవుతో తవ్విన కాల్వ ద్వారా నీరు వస్తుంది. శ్రీశైలం ప్రాజెక్టు ఎగువ భాగాన కొల్లాం ప్రాంతంలో హెడ్ రెగ్యులేటర్నుంచి రెండు సొరంగాల ద్వారా నల్లమల, సాగర్ రిజర్వాయర్ లో నిల్వ చేసి, అక్కడ నుండి ప్రకాశం , నెల్లూరు, కడప జిల్లాల్లో 4,47,300 ఎకరాలకు సాగునీరు, 15.25 లక్షల మందికి తాగునీరు అందుతుంది.. ఈ రిజర్వాయర్ నుండి 3.98 కిలోమీటర్ల మేర ఉప కాలువ తవ్వి, తద్వారా గండిపాలెం ప్రాజెక్టుకు నీరు అందుతుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే వరికుంటపాడు, ఉదయగిరి, దుత్తలూరు, మర్రిపాడు మండలాలకు సాగు, తాగునీరు అందుతుంది. అయితే ప్రస్తుతం ప్రాజెక్టు పనులు నిలిచిపోయాయి. ప్రస్తుత ప్రభుత్వం స్పందించి నిధులు మంజూరు చేసి పనులు త్వరతగతిన పూర్తి చేసి ఈ ప్రాంతానికి సాగు, తాగునీరు అందించాలని ప్రజలు కోరుతున్నారు.

నాలుగేళ్లలో ఎంఎల్ఏ కాకర్ల సురేష్ విజన్

ప్రజాశక్తి-ఉదయగిరి

ఉదయగిరి నియోజకవర్గాన్ని టూరిజం హబ్ గా ఏర్పాటు చేస్తానన్నారు. ఎనర్జీ సెక్టార్ని అభివృద్ధి చేయడం ఎంఎస్ఎంఈ పార్కును తీసుకొస్తానన్నారు.. చిన్న చిన్న పరిశ్రమలను ఆహ్వానించడం అందులో భాగంగా ఉదయగిరి పట్టణంలోని చెక్క బొమ్మల తయారీ పరిశ్రమను మరింతగానో అభివృద్ధి కి కృషిచేస్తానన్నారు.. ఇరుకు వీధులతో ఉన్న ఉదయగిరి పట్టణాన్ని న్యూ ఉదయగిరి టౌన్ గా బిల్డప్ చేస్తాన్నారు. దానికి సంబంధించిన మౌలిక మైన ప్రణాళికను సిద్ధం చేస్తా నన్నారు. 200 పడకలతో వింజమూరులో



మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం చేపడతానని, కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా జరిగే కార్యక్రమాలన్నింటినీ కొనసా గిస్తున్నారు. నిరుపేదలకు ఆర్థిక సహాయం పెళ్లికానుక, వెయ్యి మందికి టైలరింగ్‌లో ఉచిత శిక్షణ కేంద్రం వంటి కార్యక్రమాలతో పాటు ఆరోగ్యానికి సంబంధించిన సంజీవని రథాన్ని తిరిగి ప్రారంభిస్తున్నానన్నారు.

తాగు,సాగు నీటితోపాటు విద్యా వైద్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ పి.4విధానం ద్వారా మరింతగా రానున్న కాలంలో నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు.



అందంగా గమళ్ల పాలెం..

సోమశిల ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ పి.మధుమోహన్ రెడ్డి


పి.మధుమోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-జలదంకి
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో శాసనసభ్యులు కాకర్ల సురేష్ సహకారంతో జలదంకి పంచాయతీలోని గమళ్ల పాలెం గ్రామాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దామని సోమశిల ప్రాజెక్టు వైస్ చైర్మన్ పులుగుంట.మధుమోహన్ రెడ్డి చెప్పారు జలదంకి పంచాయతీలోరూ.50 లక్షలతో గమళ్లపాలెం గ్రామంలో సిసి రోడ్లు రూ .25 లక్షలతో అరుంధతీయపాలెంలో సిసి రోడ్లు రూ.20 లక్షలతో ఉత్తరపువీధిలో సీసీ రోడ్లు రూ.5 లక్షలతో నాగిరెడ్డి పాలెంలో సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. మండలంలో 4 గోకులం షెడ్లనిర్మాణం పంచాయతీ నిధులతో కమ్మవారిపాలెం రోడ్డుదగ్గర నుంచి హరిజనవాడ వరకు గట్టుపల్లి రోడ్డు రోడ్డు నుండి గౌరవరం మేజర్ వరకు రూ.13 లక్షలతో తాగు నీటి కోసం, 2 మోటార్లు,పైపులైను నిర్మాణం రూ.30



లక్షలతో హైస్కూల్లో అదనపు గదులు ,గ్రౌండ్ లెవెలింగ్ నిర్మాణం చేశామన్నారు. రూ.10 లక్షలతో పంచాయితీలోని నాగిరెడ్డిపాలెం, కమ్మ పాలెం, జలదంకి, యాదవ బజారులో 4


గమళ్లపాలెంలో సిసి రోడ్డు

రచ్చబండల నిర్మాణం చేపట్టామన్నారు. రూ. 2కోట్లతో 9వ మైలు నుండి బ్రాహ్మణక్రాక వరకు రూ.2 కోట్లతో చింతలపాలెం నుండి రామవరప్పాడు వరకు రూ.6 లక్షలతో క్యారీ దగ్గర నుండి అన్నవరంగ్రామంలోకి రూ.10 లక్షలతో లింగరాజు అగ్రహారం నుండి జలదంకి వరకు తారు రోడ్డు నిర్మాణం, మరమ్మతులు చేశామన్నారు. రూ.80 లక్షలతో 15 నీటి సంఘాల పరిధిలోని సోమవరప్పాడు ,అనకొండపాలెం, బాడుగులపాడు, చామదల ,బ్రాహ్మణ క్రాక ,గౌరవరం మేజర్ పరిధిలోని కావలి కాలువ పూడిక తీశామన్నారు. రూ.3.80 కోట్లతో 48 కిలోమీటర్ల పొడవు ఉన్న కావలి కాలువను రిపేరు చేసి రెండవ పంటకు నీరు అందించామని తెలిపారు. ఐఎబి సమావేశంలో కావలి కాలువ పరిధిలోని 74 వేల ఆయకట్టు ఉన్న రెండవ పంటకు అవసరమైన 8.71 టిఎంసిల నీటిని సోమశిల ప్రాజెక్టు నుండి పూర్తిస్థాయిలో విడుదల చేయించిన ఘనత ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్, కావలి శాసనసభ్యులు దగ్గుబాటి వెంకటకృష్ణారెడ్డిలకు దక్కుతుందని తెలిపారు.

ఎంఎల్ఏ సహకారంతో అభివృద్ధి..

ప్రజాశక్తి వరికుంటపాడు
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సహకారంతో వరికుంటపాడు మండలంలో రూ.5 కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ ఆవుల అరుణ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజనుల పిల్లల కోసం ఆధార్, బర్త్ సర్టిఫికెట్ క్యాంపులు మండలంలో నిర్వహించామని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గిరిజనులకు చేరువయ్యె లాగా చూస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా ఒకటో తేదీన ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పెన్షన్ల పథకంతో అవ్వా తాతల నుంచి ప్రభుత్వానికి మంచి గుర్తింపు వచ్చిందని ఒకటి నుండి 15వ తేదీ వరకు రేషన్ పంపిణీ కార్యక్రమం ప్రభుత్వం ప్రతిష్ట పెంచిందని తెలిపారు. మండలంలోని 65 పనుల ద్వారా రూ.3.75 కోట్లతో సిమెంట్ రోడ్ల నిర్మాణం రూ.6.63 లక్షలతో పల్లె పండుగలో భాగంగా పశువుల నీటి తొట్ల నిర్మాణం, 23 మినీ గోకులం షెడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గ సమస్యలపైన అసెంబ్లీలో గళమెత్తారని తెలిపారు.


ఆవుల అరుణ


రావులకొల్లులో సిసి రోడ్లు ప్రారంభం


రూ.68.15 లక్షలతో రావులకొల్లు పంచాయతీ అభివృద్ధి

ప్రజాశక్తి-కలిగిరి :మండల పరిధిలోని రావులకొల్లు గ్రామపంచాయతీలోని అంతర్గత గ్రామాలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలో శాసనసభ్యులు కాకర్ల సురేష్ సహకారంతో గ్రామంలో రూ.68.15 లక్షలతో 2 కిలోమీటర్లు సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపట్టామనీ 2 గోకులం షెడ్లు నిర్మించామని సర్పంచ్ రావులకొల్లు వెంగప నాయుడు తెలిపారు. రానున్న కాలంలో ఎంఎల్ఏ సహకారంతో గ్రామంలో అంగన్‌వాడీ స్కూల్ నూతన భవన నిర్మాణం చేయాలని కోరామన్నారు. తల్లి దీవెన పథకంతో విద్యార్థులు తల్లిదండ్రుల ముఖంలో ఆనందాలు నింపడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు శాసనసభ్యులు కాకర్ల సురేష్‌కు విద్యార్థిని విద్యార్థులు తల్లులు అభినందనలు తెలుపుతు న్నారన్నారు. గ్రామాభివృద్ధికి సహకరించిన శాసనసభ్యులకు పంచాయతీ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.


పూసల వెంగపనాయుడు

సిసిరోడ్లతో గ్రామాలు కళ కళలు..

ప్రజాశక్తి-ఉదయగిరి
తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన సంక్షేమ పథకాలతో శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆధ్వర్య ంలో పల్లె పండుగ కార్యక్రమం మండలంలోని 17 పంచాయతీలలో మంజూరైన సిసి రోడ్లతో కళకళలాడు తున్నాయని టిడిపి మండల అధ్యక్షులు చింతనబోయిన బయన్న యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో శాసనసభ్యులు కాకర్ల సురేష్ సహకారంతో మండలంలోని 17 పంచాయతీ లలోనీ 56 గ్రామాలకు గాను 55 గ్రామాలలో రూ.3.08 కోట్లతో సిమెంట్ రోడ్ల నిర్మాణం చేశామన్నారు. గత 40 ఏళ్ల చరిత్రలో జరగని అభివృద్ధిని మొదటి ఏడాదిలోని నియోజకవర్గాన్ని అభివృద్ధి


చింతనబోయిన బయ్యన్న

చేశారన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం చేస్తున్నారన్నారు. మెట్ట ప్రాంత ఉదయగిరి అభివృద్ధి పై శాసనసభలో గళం విప్పడం పై నియోజకవర్గ ప్రజలు శాసనసభ్యులు సురేష్‌ను అభినంది స్తున్నారు. అభివృద్ధి అనేది ప్రజా సేవకుడు ప్రజల మనిషి అయినా శాసనసభ్యులు కాకర్ల సురేష్ కే ఆ ఘనత దక్కుతుందన్నారు.

రూ.40 లక్షలతో గండిపాలెం

జలాశయం అభివృద్ధి పనులు..

ప్రజాశక్తి-ఉదయగిరి
పోన్నెబోయిన చెంచురామయ్య గండిపాలెం జలాశయం గేట్లు కాలువ మరమ్మతులు రూ.40 లక్షలతో చేపట్టినట్లు జల వనరుల శాఖ డిఇఇ చంద్రమౌళి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనసభ్యులు కాకర్ల సురేష్ చొరవతో రూ.20లక్షలతో గండిపాలెం జలాశయం గేట్లు మరమ్మతులకు ప్రధానంగా చివరి ఆయకట్టు రైతుకు సాగునీరు అందించేందుకు రూ.20 లక్షలతో కాలువ మరమ్మతులు చేపటా ్టమన్నారు. రానున్న కాలంలో పంటే


పనులను పరిశీలిస్తున్న డిఇఇ చంద్రమౌళి


గండిపాలెం ప్రాజెక్టు

జీవనాధారంగా జలాశయాన్ని నమ్ముకొని జీవిస్తున్న రైతు కుటుంబాలకు అండగా నిలిచేందుకు జలాశయం గేట్లు లీకేజ్ కాకుండా గేట్లకు మరమ్మతులు వేగవంతంగా చేపట్టామన్నారు. చివరి ఆయకట్టు వరకు నీరు అందించేందుకు దీర్ఘకాలికంగా మరమ్మతులకు గురై దర్శనమిస్తున్న కాలువలను శాసనసభ్యులు సూచనలతో రూ.15 లక్షల నిధులతో శుభ్రం చేయడం జరిగిందన్నారు. ఆయకట్టు పరిధిలోనిరైతులు పండించే ప్రతి పంటకూ నీరందేలా అని ఏర్పాట్లు చేశామన్నారు.

అభివృద్ధి లక్ష్యంగా ఏడాదిపాలన

ప్రజాశక్తి-కొండాపురం:కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మండలంలో అభివృద్ధి లక్ష్యంగా అనేక కార్యక్రమాలు చేపట్టామని మాజీ జెడ్‌పిటిసి దామా మహేశ్వరరావు తెలిపారు. రూ.3.50కోట్లతో సిసి రోడ్లు నిర్మాణం, రూ.30లతో కలిగిరి, వయా కొండాపురం మీదుగా వలేటి వారిపాళెం ఆర్‌అండ్‌బి డబుల్ రోడ్డు నిర్మాణ పనులు రూ.5కోట్లతో కస్తూర్బా పాఠశాల నిర్మాణం, రూ.20లక్షలతో ఎస్‌సి హాస్టల్ ప్రహరీగోడ నిర్మాణ పనులు చేపట్టామని తెలిపారు. ఎన్నికల సమయంలో చెప్పినట్లుగానే ఉచిత గ్యాస్ సిలిండర్లు తల్లికి వందనం పథకం ద్వారా బడి కెళ్లే పిల్లలకు ప్రతి ఒక్కరికీ 15వేల రూపాయలు తల్లుల ఖాతాలో జమచేశామని తెలిపారు. అర్హులందరికీ రూ.4వేలు పింఛను ఇవ్వడం జరిగిందని తెలిపారు. అధి కారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను ఒక్కొక్కడిగా నెరవేర్చుకుంటూ ముందుకు ముందుకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు.


దామా మహేశ్వరరావు

చినక్రాక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు సాగునీరు విడుదల

- రూ.3.83 కోట్లతో కాలువ పూడికతీత పనులు



ప్రజాశక్తి-జలదంకి:సంగం బ్యారేజీ నుంచి బెజవాడ పాపిరెడ్డి కాలువ ద్వారా చినక్రాక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు సాగునీరు చేరడాన్ని ఉదయగిరి, కావలి నియోజ కవర్గాల శాసనసభ్యులు కాకర్ల సురేష్, దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి ప్రారంభించారు. పూర్తి స్థాయి నీటి మట్టం 192 ఎంసిఎఫ్‌టిల నిల్వ చేరడం విశేషం. ఈ పరిణామం అన్నదాతల్లో సంతోషం కలిగించింది. ఎడగారు సాగునీటి లభ్యతపై భరోసా కల్పించింది. రూ.3.83కోట్ల వ్యయంతో చేసిన పూడిక తొలగింపే ఇందుకు కారణం. సంగం ఆనకట్టకు 1.4కిలోమీటర్ల దూరంలో ప్రారంభమయ్యే బెజవాడ పాపిరెడ్డి కాలువ పెన్నానది జలాలను 48కిలోమీటర్ల దూరంలోని చినక్రాక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు తరలిస్తుంది. మార్గ మధ్యలో 52చెరువులను నింపడంతో పాటు మొత్తమ్మీద లక్ష ఎకరాల ఆయకట్టుకు సాగునీరు కావలిపట్టణంతో పాటు 70గ్రామాలకు తాగునీటి వసతి కల్పిస్తూ భూగర్భ జలాల పెరుగుదలకు ఉపయోగ కరంగా ఉంది. కావలి ఉదయగిరి నియోజకవర్గాల పరిధిలోని మెట్టప్రాంతాలకు వరప్రసాధినిగా ఉన్న ఈ కాలువకు 2015-18మధ్య కాలంలో 15.4 మీటర్ల అడుగులు, 20 మీటర్ల వెడల్పు చేసి రెండుసార్లు పూడిక తొలగించారు. ఆ తరువాత వైసిపి ప్రభుత్వంలో కాలువ నీటిని చేపల సాగుకు మళ్లించి రైతులను కష్టాల పాలు చేశారు. ఈ దుస్థితిని కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఉదయగిరి, కావలి నియోజకవర్గాల శాసన సభ్యులు కాకర్ల సురేష్, దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డిలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. పూడిక తొలగింపునకు రూ.3.83 కోట్లు మంజూరు చేయించారు. యుద్ధ ప్రాతిపదికన కాలువలోని పూడిక తొలగించారు. చివరి ఆయకట్టు రైతుకు సాగునీరందేలా చూశారు.



మెట్టప్రాంత అభివృద్ధి, సంక్షేమం ఎంఎల్ఏ 'కాకర్ల'తోనే సాధ్యం

ప్రజాశక్తి - ఉదయగిరి



మెట్ట ప్రాంతమైన ఉదయగిరి అభివృద్ధి రైతన్నలు నిరుద్యోగ యువత వలసల నిర్మూలన ప్రజా సేవకుడు ప్రజల మనిషి శాసనసభ్యులు కాకర్ల సురేష్‌తోనే సాధ్యం అవుతుందని టిడిపి నాయకులు గడ్డం శ్రీనివాసులు అభిప్రాయ పడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40యేళ్ల చరిత్రలో జరగని అభివృద్ధిని శాసనసభ్యులు కాకర్ల సురేష్ చేసి చూపి చరిత్రను తిరగ రాస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాజకీయాలకు ముందే సేవారంగంతో ముందుకు వచ్చి నియోజకవర్గంలో అనేక సేవ కార్యక్రమాలు చేపట్టారని శాసనసభ్యులు అయ్యాక ఏడాది పాలనలో అనేక సంక్షేమ పథకాలు గ్రామాల అభివృద్ధికి తగినంతగా సిసి రోడ్ల నిర్మాణాలు చేపట్టి గ్రామాలలో పండుగ వాతావరణంను తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఇంతవరకు అభివృద్ధిని చూడని ఉదయగిరి ట్యాంక్ బండ్ నిర్మాణంకు రూ.9 కోట్లతో నిర్మాణంతో పనులను వేగవంతం చేపడుతున్నారు. విద్యకు పెద్దపీటం వేస్తూ డిగ్రీ ప్రభుత్వ కాలేజ్‌కు నూతన భవనాలు రూ.4 కోట్ల 20 లక్షలు మంజూరు చేసి నిర్మాణ పనులు చేపడుతున్నారు. అలాగే ఎంపిడిఒ కార్యాలయం అభివృద్ధికి నోచుకోక ఎంతోకాలంగా భవనం మరమ్మతుల గుర్తై, దర్శనం ఇస్తున్న భవనానికి రూ.25లక్షలు మంజూరు చేసి నిర్మాణ పనులు శరవేగంగా చేపడుతున్నారు. ఎంతోకాలంగా దర్శనమిస్తున్న గండిపాలెం జలాశయం కాలువ మరమ్మతులను రిజర్వాయర్ సెటర్ల మరమ్మతులకు రూ.40లక్షలు మంజూరు చేయించి పనులను శరవేగంగా పూర్తి చేశారన్నారు. మొదటి ఏడాదిలోని నియోజకవర్గంలో ఎవరు ఊహించని విధంగా అనేక పథకాలను తీసుకువచ్చి గ్రామాలను సస్యశ్యామలంగా చేస్తున్నారని వీటితోనే ఉదయగిరి దుర్గం టూరిజం ఏర్పాటు నిరుద్యోగులు రైతన్నల వలసల నివారణకు కంపెనీలు ఏర్పాటు ప్రాజెక్టులు నిర్మాణాలు ఆయనతోనే సాధ్యమవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అభివృద్ధి అంటే కాకర్ల ఆయనతోనే అభివృద్ధిని చెప్పుకునే చరిత్ర సాధ్యమవుతుంది.



ఉదయగిరి ఆనకట్ట అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఇఇ వెంకటేశ్వర్లు

ఎంఎల్ఏ సహకారంతో అభివృద్ధి

- టిడిపి జిల్లా కార్య నిర్వహణ కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-వింజమూరు



కుటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సహకారంతో బొమ్మరాజు చెరువు గ్రామంలో రూ.5లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టామని చల్లా వెంకటేశ్వర్లు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మా ఆయన మాట్లాడుతూ ఎప్పుడూ లేనంతగా వింజమూరు పట్టణం అభివృద్ధి చెందిందని, శాశ్వత అన్న క్యాంటీన్ నిర్మాణం కోసం శంకుస్థాపన చేయడం కిడ్నీ వ్యాధిగ్రస్తుల కోసం డయాలసిస్ కేంద్రాన్ని వింజమూరులోఏర్పాటు చేయడం వల్ల కిడ్నీ వ్యాధిగ్రస్తులు లకు వరంగా మారిందన్నారు. మా గ్రామంలో రూ.5 లక్షల తోటి సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టామన్నారు రాబోవు కాలంలో శాసనసభ్యులు సహకారంతో రక్షిత మంచినీటి కొరకు మినరల్ వాటర్ ప్లాంట్ మంజూరు కోసం ప్రతిపాదనలు పంపినామని తెలిపారు.

అభివృద్ధికి కేరాఫ్ 'కాకర్ల'

- వింజమూరు టిడిపి పట్టణ అధ్యక్షులు కోడూరు నాగిరెడ్డి

ప్రజాశక్తి వింజమూరు



ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సహకారంతో వింజమూరు పట్టణంలో రూ.2కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని టిడిపి పట్టణ అధ్యక్షుడు కోడూరు నాగిరెడ్డి తెలిపారు. కోటి రూపాయలతో పంచాయతీ పరిధిలో సిమెంట్ రోడ్ల నిర్మాణం వింజమూరు మెయిన్ రోడ్డు నుండి నేరేడుపల్లి వరకు రూ.45 లక్షలతో కిస్తీపాలెం నుండి ఆరేటిపల్లి వరకు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టామన్నారు. వింజమూరు పంచాయతీని నగర పంచాయతీగా మార్చేందుకు, వింజమూరు కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు ప్రతిపాదనలను శాసనసభ్యులు కాకర్ల సురేష్ ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లరాని తెలిపారు.

జన్మభూమిపై మమకారం

- రూ.39లక్షలతో ఎర్రంరెడ్డిపల్లిలో సిసిరోడ్లు నిర్మాణం

ప్రజాశక్తి వరికుంటపాడు



రోడ్డు వేసిన దృశ్యం

కన్నతల్లి, జన్మభూమి ఒకటేనని పుట్టిన గడ్డను మరవకుండా దాని అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఎంఎల్ఏపై ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు. తాను పుట్టిన సొంత గ్రామమైన ఎర్రంరెడ్డిపల్లెపై శాసన సభ్యులు కాకర్ల సురేష్ ప్రత్యేక దృష్టి సారించారు. తన స్వగ్రామమైన ఎర్రంరెడ్డిపల్లి గ్రామానికి అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడి ఒప్పించుకుని గ్రామంలోని ప్రతి వీధికి సుమారు రూ.39లక్షలతో సిమెంట్ రోడ్లు మంజూరు చేయించి నిర్మాణం చేపట్టేలా చేశారు. తన సొంత గ్రామంపై శాసనసభ్యులు చూపే శ్రద్ధకు గ్రామస్తులు సైతం శభాష్.. అంటున్నారు. ఉన్న ఊరు కన్నతల్లి అనే సామెతకు నిజమైన అర్థాన్ని కల్పిస్తున్న శాసనసభ్యుల చొరవకు ఆ గ్రామ ప్రజలు ప్రశంసిస్తున్నారు. అదేవిధంగా అన్ని గ్రామాలకు ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సీసీరోడ్లు మంజూరు చేయించిన ఘనత కాకర్లకే సాధ్యమైందన్నారు. అంతేకాకుండా విద్య, వైద్యం, తాగునీరు, వంటి మౌలిక వసతులను కల్పించడంలో ఘనసాటి ఆయనకు ఎవరూ లేరు. తాను ఎన్నికలకు సంవత్సరము ముందే కాకర్ల ఛారిటబుల్ ట్రస్ట్ పేరుతో పేద ప్రజలకు వైద్యంతో పాటు అన్న క్యాంటీన్ పేరుతో పేద ప్రజలకు ఆకలి తీర్చటంతో పాటు వైద్య సేవలు అందించి, పలువురు మహిళలకు శిక్షణను ఇచ్చి కుట్టు మిషన్లు వంటివి ఉచితంగా అందజేసి ఉపాధి కల్పించారు. నేడు మహిళలు వారి కాళ్ళపై నిలబడి కుటుంబ పోషణలో కీలక పాత్ర పోషిస్తున్నారు.

పేదల కోసమే కాకర్ల ఛారిటబుల్ ట్రస్ట్ : ఎర్రగుంట్ల చిన్న కృష్ణయ్య



ఉదయగిరి నియోజకవర్గంలోని గ్రామాలలో పేద ప్రజలకు ఎన్నికలకు సంవత్సరం ముందే కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ పేరుతో ప్రతి గ్రామానికి తిరిగి వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు అందజేశారు. అలాగే అన్న క్యాంటీన్ పేరుతో పేద ప్రజలకు ఆకలి తీర్చారన్నారు.

39 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు : దుద్దుకూరి వెంకటరత్నం



మా గ్రామంలో శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు సుమారు 39 లక్షల రూపాయలతో ఎక్కడ మట్టి రోడ్డు అనేది లేకుండా సిమెంట్ రోడ్లు వేయించారు. ఉన్న ఊరు కన్నతల్లి అనే సామెతకు నిజమైన అర్థాన్ని కల్పిస్తున్న శాసన సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.


శుభాకాంక్షలు
'అభివృద్ధి' ఆయన లక్ష్యం.. 'ప్రజాసేవ' ఆయన కర్తవ్యం..
'ప్రజాసంక్షేమం' ఆయన ధ్యేయం
'ఉదయగిరి' నియోజకవర్గ ప్రగతికాముకులు
నిస్వార్థ ప్రజా సేవకులు.. మా ప్రియతమ శాసనసభ్యులు
శ్రీ కాకర్ల సురేష్ గారు
ఏడాది పాలనను దిగ్విజయంగా పూర్తిచేసుకున్న శుభ సందర్భంగా
హృదయపూర్వక శుభాకాంక్షలు
చింతల శ్రీనివాసులు
TDP మండల నాయకులు, సీతారామపురం